విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శుక్రవారం, 23 మే 2025 | 8 పేజీలు

సమస్యల పరిష్కారానికి 'ప్రజాదర్బార్'

- మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాధర్బర్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మంత్రి రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్ నందు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అన్నమయ్య జిల్లాలో ఏ ఒక్కరు సమస్యలతో బాధపడకూడదనే ఉద్దేశంతో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. దీంతో ప్రజా సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వచ్చే సమస్యలన్నీ ఎప్పటికప్పుడు సంబంధిత అధికారులకు తెలియజేసి తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

సీఎం పర్యటనలో ప్రోటోకాల్ నిబంధనలు

తప్పక పాటించాలి

- జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. ఈ నెల 26, 27, 28, 29 తేదీల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా.. సికే.దిన్నె మండల పరిధిలోని పబ్బాపురం సమీపంలో బహిరంగ సభా స్థలం వద్ద, భద్రతా ఏర్పాట్లు, ప్రోటోకాల్ నిబంధనల అమలుపై.. గురువారం జేసీ అదితిసింగ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా విధులు కేటాయించిన అధికారులందరూ.. ప్రోటోకాల్ నిబంధనలను తూచా తప్పక పాటించాలన్నారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం, పరిసరాలలో పారిశుద్ధ్య పనులు పక్కాగా వుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పాల్గొనే ప్రాంతాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా వుండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మెడికల్ ఎమర్జెన్సీ, ఫైర్, విద్యుత్, పోలీసు, రెవెన్యూ శాఖలు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో కడప, బద్వేలు ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చంద్రమోహన్, కేఎంసి కమీషనర్ మనోజ్ రెడ్డి, డిపివో రాజ్యలక్ష్మి, జెడ్పి సీఈవో ఓబులమ్మ, డిఎంహెచ్‌ఓ డా. నాగరాజు, ఫైర్ ఆఫీసర్ ధర్మా రావ్, విద్యుత్, ఆర్ అండ్ బి, పీఆర్ వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విధ్వంసానికి

రెండు నెలలు పూర్తి

- 1042.51 హెక్టార్లలో పంట నష్టం
- 1355 మంది రైతులు అర్హులుగా గుర్తింపు
- ఆ మేరకు నివేదికలు అందజేత
- ఇంత వరకు పైసా విదిల్చని ప్రభుత్వం

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల ప్రాంతంలో పెనుగాలుల విధ్వంసానికి రెండు నెలలు పూర్తయింది. అప్పట్లో 1042.51 హెక్లార్ల పంట నష్టం సంబవించింది. 1355 మంది రైతులు పరిహారానికి అర్హులుగా ఉద్యానశాఖ గుర్తించింది. ఆ మేరకు పంట నష్ట నివేదికలు ప్రభుత్వానికి ఉద్యానశాఖ అందజేసింది. కానీ ఇంత వరకు పైసా కూడా ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందలేదు. ఏటా వేసవిలో పెనుగాలులు రావడం సహజమే. యేటా ఏప్రిల్ ఆఖరు లేదా మే మొదటి వారంలో ఈదురుగాలులు వస్తాయి. కానీ ఈ దఫా ముందస్తుగా గాలివాన బీభత్సం సృష్టించింది. ఇప్పటి వరకు నాలుగు విడతలుగా ఈదురుగాలులు సంబవించాయి. ఈ ఏడాది మార్చి 22వ తేదీన సంబవించిన పెనుగాలులకు 567.99 హెక్టార్లు,669 మంది రైతులు దెబ్బతిన్నారు. అలాగే రెండో విడత ఏప్రిల్ 14వ తేదీన మరో సారి పెనుగాలులు విరుచుకుపడ్డాయి. దీంతో 246.13హెక్టారల్లలో అరటిపంట దెబ్బతినింది. ఇందుకు 332 మంది రైతులకు కోలుకోలేని దెబ్బతిగిలింది. ఇక మూడో విడత ఇదే నెల 18వ తేదీన వీచిని ఈదురుగాలులకు156.76 హెక్టార్లు, 252 మంది రైతులు, అలాగే నాల్గవ విడత ఈ నెల 12వ తేదీన71.53 హెక్టార్లు,102 మంది రైతులు దెబ్బతిన్నారు. మొత్తం 1042.51హెక్టార్లు, 1355 మంది రైతులు దెబ్బతిన్నట్లు ఉద్యానశాఖ అధికారి రాఘవేంద్రారెడ్డి వెల్లడించారు. ఈ బీభత్సంలో 80నుంచి90శాతం అరటితోటలు నేలమట్టమయ్యాయి. పంట నష్టం జరిగిన సమయంలో అటు అధికార ఇటు ప్రతిపక్షపార్టీల నాయకులు దెబ్బతిన్న అరటి తోటలను పరిశీలించారు. అదే సమయంలో హెక్టారుకు రూ.30వేలు చొప్పున పరిహారం చెల్లిస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటన చేసింది. నెలలోపు పరిహారం అందిస్తామని కూడా ప్రభుత్వం హామీనిచ్చినట్లు రైతులు చెబుతున్నారు. నష్టం జరిగి రెండునెలలు పూర్తయినా పరిహారం అందకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. ఇదిలావుండగా ఖరీఫ్ సీజన్ కూడా దరిదాపుల్లో ఉంది. ప్రస్తుతం వర్షాలు కూడా కురుస్తున్నాయి. కళ్లు మూసుకుని తెరిచే సమయానికి ఖరీఫ్ వచ్చేస్తుంది. నైరుతీ రుతుపవనాలు కూడా నెలాఖరుకు ఏపీకి తాకే అవకాశం ఉందని, వర్షాలు కూడా సమృద్ధిగా వస్తాయని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. జూన్ 15వ తేదీ నుంచి ఖరీఫ్ మొదలవుతుంది. ప్రకృతి అన్ని విధాలా సహకరిస్తే వివిధ రకాల పంటలు సాగుచేసుకునే వీలుంది. ఈ లోపు ప్రకృతి వైపరీత్యాల కారణంగా దెబ్బతిన్న రైతులకు పరిహారం చెల్లిస్తే కాస్త ఊరట లభిస్తుంది. ప్రస్తుతం చేతిలో చిల్లిగవ్వ కూడా లేని రైతులకు పరిహారం ఎంతో ఊతమిస్తుంది. ఈ విషయాన్ని ఈ నెల కడప నగరంలో జరిగే మహానాడులో అరటి రైతుల పరిహారం అంశం తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. ఆ మేరకు అధికారపార్టీ నాయకులు చొరవ చూపిస్తారని ఆశిద్దాం.

ఉపాధి హామీ కూలీలతో మంత్రి

- కూలీలను పలు సమస్యలు అడిగి తెలుసుకున్న మంత్రి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గురువారం చిన్నమండెం మండలం, వండాడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం కూలీలతో పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు బిల్లులు సకాలంలో అందుతున్నాయా లేదా అని వారిని అడిగి తెలుసుకున్నారు. చిన్నమండెం మండలంలో అర్హులందరూ ఉపాధి పనులకు వచ్చే విధంగా తోటి కూలీలు వారిని ప్రోత్సహించాలన్నారు. ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి సంబంధించిన కూలీలకు అన్ని వసతులు ఏర్పాటు చేసి పనులు కల్పించడం జరుగుతుందని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపాధి పనులకు వెళ్లి ఆర్థికాభివృద్ధి చెందాలన్నారు.

గ్రామాలలో భూ సర్వే వేగవంతం చేయాలి

- భూ సర్వే ప్రత్యేక కలెక్టర్ శిరీష

2లో

అభివృద్ధే మా లక్ష్యం.. ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తా: ఎమ్మెల్యే, ఛైర్మన్

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజకవర్గ అభివృద్ధే మా లక్ష్యం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి పేర్కొన్నారు. గురువారం చిట్వేల్ మండలం కందులవారిపల్లి పంచాయితీ నందు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ప్రాంగణంలో కోటి 20 లక్షల రూపాయలతో జూనియర్ కళాశాలలో అదనపు గదుల నిర్మాణం కోసం, పెనగలూరు మండలం కంబాలకుంట గ్రామ పరిధిలో జూనియర్ కళాశాల నిర్మాణానికి కోటి 70 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ఛైర్మన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కారూపానందరెడ్డి ఘనంగా భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పై నమ్మకంతో ప్రజలు కూటమికి పట్టం కట్టారన్నారు. యువ నాయకులు ముక్కా

సాయివికాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం అందుబాటులో పార్టీ కార్యాలయాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బత్తిన వేణుగోపాల్ రెడ్డి, సింగమాల విశ్వనాధ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లిఖార్జున రెడ్డి, పిఎస్ వేణు, చరణ్, రాజుకుంట సర్పంచ్ గుత్తి నరసింహులు, గుండాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ్మెలోనే యోగ చేస్తూ సిహెచ్ఓల నిరసన

విశాలాంధ్ర-రాయచోటి: జిల్లాలోనీ ఆయుష్మన్ ఆరోగ్య మండిర్లో వర్క్ చేస్తునటువంటి 375మంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ల తమ న్యాయమైన డిమాండ్ సాధనకై గత నెల 28వ తేది నుండి సమ్మె బాట పట్టారు. ఈ రోజుకి 25రోజులకి ప్రజల్లలో యోగ అవగాహన కోసం మన గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక్క నెల యోగ కార్యక్రమంలో భాగంగా యోగాంధ్ర కి పిలుపునిచ్చారు. అందరూ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు యోగాంధ్రలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆఫీసు ఎదుగా యోగ చేస్తూ నిరసన తెలిపారు. తమ హక్కులు సాధించే వరకు సమ్మె ఆపభోమని, ఇంకా తీవ్రతరం చేస్తామని జిల్లా ఏపీఎంసిఎ నాయకులు సాల్మోహన్, అహ్మద్ భాషా, శివకుమార్, విజయ్, అనిల్, తదితర కమ్యూనిటీ హెల్త్ ఆఫీసల్లు తెలిపారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-సంబేపల్లె: వైశాఖ శుద్ధ దశమి హనుమాన్ జయంతి సందర్భంగా సంబేపల్లెలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కస్పా రామాలయంలో కొలువుదీరిన శ్రీ వీరాంజనేయస్వామి మూలవిరాట్ విగ్రహానికి అర్చన, అభిషేకము, సింధూరాభిషేకము, పంచామృత అభిషేకములను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. సాయంత్రం ఆంజనేయ స్వామి ఉత్సవమూర్తి విగ్రహాన్ని గ్రామ పురవీధులలో ఊరేగింపు నిర్వహించి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందజేశారు. ఆలయంలో సుందరకాండ పారాయణ, ఆంజనేయ స్వామి చరితామృతం తదితర ధార్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పురవీధులలో భక్తులు కాయా కర్పూరాన్ని సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

నా తండ్రిని.. చివరి చూపు చూసుకోనివ్వండి

- శ్రీలంకలో చికిత్స పొందుతూ మృతి చెందిన రాజంపేట వాసి
- మీడియా ఎదుట కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం

విశాలాంధ్ర-రాజంపేట: కుటుంబాన్ని పోషించేందుకు బ్రతుకుతెరువు కోసం కువైట్ కి వెళ్ళిన రాజబోయిన మనోహర్ (45) క్షేమంగా ఇంటికి వస్తారని ఎదురుచూసిన కుటుంబ సభ్యులు శాశ్వతంగా దూరం కావడంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. వివరాల్లోకి వెళితే రాజంపేట మండల కేంద్రంలోని రామ్ నగర్లో నివాసం ఉన్నటువంటి రాజబోయిన మనోహర్ 8 నెలల క్రితం కుమార్తె మౌనికకు వివాహం చేసి బ్రతుకు తెరువు కోసం కువైట్ కి వెళ్ళాడు. అక్కడ పనిచేస్తూ వచ్చిన జీతంతో పిల్లల చదువుకు, కుటుంబ పోషణానికి జీతం పంపేవాడు. ఇటువంటి నేపథ్యంలో కుమార్తె మౌనిక గర్భవతి కావడంతో ఇండియాకు వచ్చేందుకు ఈనెల 17వ తేదీన కువైట్లో శ్రీలంక విమానానికి టికెట్ బుక్ చేసుకున్నాడు. కువైట్లో విమానం ఎక్కిన తర్వాత మార్గమధ్యంలో పక్షవాతం రావడంతో ఎయిర్ పోర్ట్ సిబ్బంది శ్రీలంక కొలంబో ఆస్పత్రిలో చేర్పించినట్లు రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులకు కువైట్లో ఉన్నటువంటి గంగాధర్ స్నేహితులు సమాచారం అందజేశారు. ఇటువంటి తరుణంలో శ్రీలంక కొలంబో హాస్పిటల్లో గంగాధర్ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు హాస్పిటల్ నుండి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. మృతదేహాన్ని పంపించాలంటే రూ రెండు లక్షల 50 వేలు చెల్లించాలని చెప్పినట్లు కుటుంబ సభ్యులు గురువారం మీడియాకు తెలియజేశారు. పూట గడవని కుటుంబ సభ్యులు అంత పెద్ద డబ్బు తమ వద్దలేదని బోరును వినిపిస్తున్నారు. తమ తండ్రి చివరి చూపును చూసుకోవాలని కుమార్తెలు మౌనిక, దానిని, కుమారుడు సూర్య ప్రకాష్, భార్య రాజేశ్వరి గుండెలు పగిలేలా బోరున విలిపిస్తున్నారు. తమ తండ్రి క్షేమంగా ఇంటికి వస్తారని ఆశతో ఎదురు చూశామన్నారు. శాశ్వతంగా మాకు దూరం కావడంతో ఇంకా మాకు ఎవరు దిక్కు అంటూ కన్నీటి పర్యంతం అవుతున్నారు.

కడసారి చూపును చూపించండి..

శ్రీలంకలో మృతి చెందిన రాజబోయిన గంగాధర్ మృతదేహాన్ని స్వగ్రామానికి తెప్పించి చివరి చూపును చూపించాలని భార్యా పిల్లలు ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మానవతా దృక్పథంతో స్పందించి పార్థివ దేహాన్ని తెప్పించాలని కోరుతున్నారు. ఆ దిశగా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి వారి కుటుంబానికి చివరి చూపును చూపించాలని కోరుతున్నారు.

మావోయిస్టులపై హత్యాకాండను ఆపండి: శివప్రసాద్

విశాలాంధ్ర-మదనపల్లె: ఎన్కౌంటర్ల పేరుతో మావోయిస్టులపై కేంద్ర ప్రభుత్వం కొనసాగిస్తున్న హత్యాకాండను వెంటనే ఆపేసి, వారితో చర్చలు జరపాలని, విడుదలై చిరుతైగల్ పార్టీ (వీసీకే పార్టీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పీటీయం శివప్రసాద్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేశారు. మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావుతో సహా 25 మందికి పైగా మావోయిస్టులను ఎన్కౌంటర్ పేరుతో హత్య చేయడాన్ని ఖండిస్తూ, గురువారం స్థానిక వీసీకే పార్టీ కార్యాలయం నుండి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత కొన్ని నెలలుగా మధ్య భారత అడవుల్లో "ఆపరేషన్ కగార్" పేరుతో భారత ప్రభుత్వం హత్యాకాండను కొనసాగిస్తున్నదని, నిన్న ఉదయం నుండి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లా అబూజ్ మడ్ లో ప్రభుత్వ బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతో పాటు మరో 25 మందికి పైగా మృతి చెందడం బాధాకరమని తెలిపారు. శాంతి చర్చల కోసం మావోయిస్టు పార్టీ కేంద్ర ప్రభుత్వాన్ని పదే పదే కోరిందని తెలిపారు. ఆపరేషన్ కగార్ ని ఆపేసి, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని మేధావులు, ప్రజాస్వామిక వాదులూ కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా, ప్రధాని మోడీ, హోం మంత్రి అమిత్ షాల నేతృత్వంలో నడుస్తున్న బీజేపీ ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోక పోగా, మావోయిస్టులపై నరమేధాన్ని మరింత తీవ్రతరం చేసిందని తెలిపారు. మావోయిస్టులు కూడా ఈదేశ ప్రజలే కదా? వారితో ఎందుకు చర్చలు జరుపకూడదని ఆయన ప్రశ్నించారు.

గ్రామాలలో భూ సర్వే వేగవంతం చేయాలి

మొదటి పేజీ తరువాయి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం లోని జరుగుతున్న భూ సర్వే ను వేగవం తంగా పూర్తి చేయాలని మండల భూ సర్వే ప్రత్యేక కలెక్టర్ శిరీష పేర్కొన్నారు. గురు వారం తాహశీల్దార్, కార్యాలయంలో రెవె న్యూ సిబ్బంది కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేశారు ఈ సమావేశ ఉద్దేశించి మండల ప్రత్యేక అధికారి భూ సర్వే కు ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ ను నియమించారు ఈ సందర్భంగా మండలంలో 12 గ్రామాలలో జరుగుతున్న భూ సర్వేను వేగవంతం చేయాలని డిప్యూటీ కలెక్టర్ శిరీష అధికారులకు ఆదేశాలు ఇచ్చారు ఆ పంచాయతీల వారీగా ఆ గ్రామ వీఆర్వోలు సర్వేయర్లు వేగవంతంగా సర్వేను పూర్తి చేసి తమరు దృష్టికి తీసుకురావాలని సర్వేలో నిర్లక్ష్యంగా అధికారులు వ్యవహరించొద్దని సర్వేలు వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులు ఆదేశాలు ఇస్తున్నారని వారు తెలిపారు. ఈ,కార్యక్రమంలో డిప్యూటీ తాహశీల్దార్ జాన్సన్, రీ సర్వే డిప్యూటీ తాహశీల్దార్, సాంబశివారెడ్డి మండల సర్వే దేవరాజ్ వీఆర్వోలు సర్వేలు తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ దరిద్దాం.. ప్రాణాన్ని రక్షించుకుందాం

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ప్రతి ఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను ధరించి ప్రాణాన్ని రక్షించుకోవాలని లక్కిరెడ్డిపల్లి ఎస్ఐ రవీంద్రబాబు పేర్కొన్నారు. ద్విచక్రవాహనాన్ని నడిపేటప్పుడు యాక్సిడెంట్ గురవుతారు. అయితే యాక్సిడెంట్‌కు గురైనప్పుడు హెల్మెట్ ధరించకపోవడం వల్ల చాలామందికి మరణాలు సంభవిస్తున్నాయన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ను ఖచ్చితంగా ధరించాలని ఒకవేళ వాహనం నడిపేటప్పుడు మొదటి సారి హెల్మెట్ ధరించకుండా నడిపినట్లయితే వారి

పైన చట్ట ప్రకారం అపరాధ రుసుము వేయడం జరుగుతుందని, రెండవసారి కూడా హెల్మెట్ లేకుండా నడిపితే ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ హెల్మెట్‌ను ధరించి వాహనాన్ని నడపాలని ఎస్ఐ తెలిపారు.

మహానాడు ఏర్పాట్లను పరిశీలించిన భూపేష్

విశాలాంధ్ర-యర్రగుంట్ల: కమలాపురం నియోజకవర్గ పరిధిలో ఈ నెల 27, 28, 29 తేదీలలో జరుగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడు కార్యక్రమ ఏర్పాట్లను జమ్మలమడుగు అసెంబ్లీ నియోజకవర్గ ఆ పార్టీ బాధ్యులు చదిపిరాళ్ల భూపేష్‌రెడ్డి గురువారం పరిశీలించారు. సభా ప్రాంగణం అంతా కలియతిరిగిన భూపేష్ కొనసాగుతున్న పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ పతాకాలను పరిశీలించడం తోపాటు వాటి ఏర్పాటుపై సిబ్బందితో చర్చించారు. మహానాడు కార్యక్రమ నిర్వహణ

కమిటీల్లో భూపేష్‌కు కొన్ని బాధ్యతలు అప్పగించిన సంగతి విదితమే. ఈ నేపథ్యంలో యువ నేత తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా పూర్తి చేసే క్రమంలో నిమగ్నమయ్యారు. నిత్యం అక్కడికి వెళుతూ పనులను పర్యవేక్షిస్తున్నారు.

కార్యకర్తలకు నిత్యం అండగా ఉంటాం: మంత్రి

విశాలాంధ్ర-వీరబల్లి: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలందరికీ నిత్యం అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. గురువారం వీరబల్లి మండలం సంఘం వాళ్ళ పల్లె పంచాయతీ గ్రంధి వాండ్ల పల్లె లో జరిగే హనుమాన్ జయంతి సందర్భంగా మంత్రి రాంప్రసాద్ రెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలతో మాట్లాడు

తూ తెలుగుదేశంపార్టీ కార్యకర్తలందరూ కలిసికట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర-వాల్మీకిపురం: పట్టణంలోని ఆర్టీ సీ బస్టాండు సమీపంలో వెలసిన వీరంజనేయస్వామి ఆలయంలో గురువారం హనుమ జ్జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉదయం సుంచి స్వామివారికి అ భిషేకాలు, హెూమాలు, విశేషపూజలు, భజన కార్యక్రమాలు నిర్వహించారు తదుపరి పుష్పపల్లకిపై వీరంజనేయస్వామిని అధిరోహిం పజేసి వాల్మీకిక్షేత్రంలోని నాలుగమాడవీధుల్లో ఊరిగించారు. అలాగే మండలంలోని మం చూరు వీరంజనేయస్వామి అలయం, ధర్మప థంలోని అభయాంజనేయ స్వామి ఆలయం, తరిగొండ రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాలు, విశేషపూజలు, స్వామివారి ఊరేగింపు తదితర కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.

అవగాహనతోనే ఎయిడ్స్ నియంత్రణ సాధ్యం

విశాలాంధ్ర-వాల్మీకిపురం: అవగాహనతోనే ఎయిడ్స్ వ్యాధిని పూర్తిస్థాయిలో నియంత్రణ చేయవచ్చునని చింతపర్తి పీహెచ్ సే వైద్యాధికారి సాయి అన్నారు. గురువారం మండలంలోని చింతపర్తిలోని మదనపల్లె రోడ్డులో అన్నమయ్య జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెచ్ఐవీ, ఎయిడ్స్పు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో కెసీ నటరాజ్కు కళాబృందం వారిచే జానపద గీతాలు, నాటిక, బుర్రకథ

రూపంలో హెచ్ఐవీ, ఎయిడ్స్ నియంత్రణ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఆర్ఎస్ ప్రాజెక్టు మేనేజర్ పురుషోత్తం, సంస్థ సభ్యులు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

సోమేపల్లి అశోక్‌కు "యోగా ఎక్స్‌లెన్స్ అవార్డు"

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి మండలం ఇడుపుపాయ ట్రిపుల్ఐటీలో యోగా సూచకుడిగా పనిచేస్తున్న సోమేపల్లి అశోక్‌కు యోగా ప్రతిభా అవార్డు లభించింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, లక్నో నగరంలోని కైసర్‌బాగ్‌లో గల గాంధీ భవన్ ఆడిటోరియంలో జరిగిన జాతీయ సదస్సు, అవార్డు కార్యక్రమం "యోగాకాన్ - 2025" సందర్భంగా ప్రముఖ యోగా థెరపిస్టు, లెక్చరర్ పీహెచ్.డి. పరిశోధకుడు సోమేపల్లి అశోక్‌ను "యోగ ఎక్స్‌లెన్స్ అవార్డు"తో ఘనంగా సత్కరించారు. కార్యక్రమాన్ని ఋషికుల్ యోగవీర్ ఆధ్వర్యంలో, భారత ప్రభుత్వం యోగా ప్రచార విధానాన్ని ప్రోత్స హించేందుకు రానున్న 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం - 2025 సందర్భంగా నిర్వహించారు. దేశం నలుమూలల నుండి వచ్చిన యోగా నిపుణులు, ఇన్‌స్ట్రక్టర్లు థెరపిస్టుల మధ్య మానవాళి కోసం చేసిన విశిష్ట సేవలకు గుర్తింపుగా అశోక్‌కు ఈ అవార్డు దక్కడం గర్వకారణంగా నిలిచింది. అవార్డుతో యోగా రంగంలో అశోక్ సేవలు దేశవ్యాప్తంగా గుర్తిం పు పొందాయి. అయితే ఆయన ప్రస్తు తం ఐఐఐటి - ఇడుపులపాయలో యోగ సూచకునిగా ఉంటూ, " విద్యార్థు లలో యోగా ద్వారా స్మార్ట్ ఫోన్లను అధి కంగా వాడటాన్ని తగ్గించి విద్యా విష యాలలో ఆసక్తి పెంచడం " అనే అంశం పై ఆంధ్రా విశ్వవిద్యాలయంలోని యోగ విభాగంలో పీహెచ్.డి. పరిశోధన చేస్తున్నారు.

సిద్ధేశ్వరం ప్రజా బహిరంగ సభ పోస్టర్ల ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో మే నెల 31న సిద్ధేశ్వరం అలుగు ప్రజా శంకుస్థాపన తొమ్మిదో వార్షికోత్సవ సంగమేశ్వర సభను జయప్రదం చేయాలని రాయలసీమ విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం పులివెందుల గాంధీ విగ్రహం ఎదుట పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆర్ .వి.యస్ రాష్ట్ర కార్యదర్శి మల్లెల జగదీష్ మాట్లాడుతూ.... ఏపీ అంటే అమరావతి పోలవరం కాదు అందరి ప్రదేశ్ అంటూ రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాలను అమలు చేయడంతో పాటు రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజీ, కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమ, పెండింగ్లో ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేసి సాగునీరు త్రాగునీరు అందించాలని, కడపలో ఎర్రచందన ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, రాయలసీమ వ్యాప్తంగా మూతపడిన పరిశ్రమలను తెరిపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, శ్రీశైలం ప్రాజెక్టు పూర్తిగా రాయలసీమ త్రాగునీరు సాగునీటికే పరిమితం చేయాలని కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూల్ లో ఏర్పాటు చేయాలని, యువత భవిష్యత్తుకు విద్యాలయాలు పరిశ్రమలు అమరావతి క్రీడంతో సీమ యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని, హంద్రీ నీవా తెలుగు గంగా గాలేరు నగరి వెలుగొండ ప్రాజెక్టులు మూడేళ్లలో పూర్తికి చర్యలు చేపట్టాలని, రూ.1500 కోట్ల నిధులతో వచ్చే ఖరీఫ్ కు పది లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ చేపట్టాలని, ఉండ్రేవుల తుంగభద్ర జవు సమాంతర కాలువ వేదవతి ఎత్తిపోతల ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని, రాయలసీమలోని ప్రధాన కార్యాలను తరలింపును తక్షణమే నిలబడల చేయాలని, శ్రీశైలం ప్రాజెక్టు పరిరక్షణకు లంజుపుల్ మరమ్మతులు తో పాటు కూడిక నివారణ శ్రీశైలం రిజర్వాయర్ జీవితకాలం పెంచడానికి సిద్ధేశ్వరం అలుగు నిర్మాణం కై మే నెల 31న సంగమేశ్వరం దగ్గర జరగబోయే భారీ బహిరంగ సభకు ఉమ్మడి కడప జిల్లా వ్యాప్తంగా విద్యార్థులు, యువకులు, కవులు, రచయితలు మేధావులు ,రైతులు ,కార్మికులు తోపాటు సాధారణ ప్రజానీకం పాల్గొని పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపు నిచారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసభల్లో కేవలం మాటలకే పరిమితం అవుతూ సమయాన్ని వృధా చేస్తున్నా రని ఇప్పటికే కరువు సీమ గా ఉన్న రాయలసీమలో రైతాంగం కొట్టుమిట్టాడుతుందని రైతు ఆత్మహత్యలకు ప్రభుత్వమే బాధ్యత వహించి సత్వర న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ సాగునీటి సాధన సమితి పులివెందుల నాయకులు ఓబుల రెడ్డి, విద్యార్థి నాయకులు రాఘవేంద్ర రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి, జయరాం తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ వైర్లు చోరీ

గుర్రంకొండ మండలం టి.రాచపల్లి గ్రామంలో నలుగురు రైతులకు సంబంధించిన బోర్లు, బావుల వద్ద వున్న కేబుల్ వైర్లు చోరీకి గురైనట్లు రైతులు తెలిపారు. గత రాత్రి స్థానిక రైతులైన సురేంద్రరెడ్డి, సిద్ధమల్లురెడ్డి, రఘునాథరెడ్డి, బొల్లి రమేష్‌బాబులకు సంబంధించిన 6బోరు, కేబుల్ వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు కత్తరించుకుని వెళ్లారని ఆవేదన వ్యక్తం వ్యక్తం చేశారు. ఉన్నత అధికారులు న్యాయం చేయాలని కోరారు. - విశాలాంధ్ర-మదనపల్లి

గ్రంథాలయంలో విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర-యర్రగుంట్ల: స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం గురువారం కూడా కొనసాగింది. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వినోదం, విజ్ఞానం, వికాసం పేరుతో నిర్వహించిన కార్యక్రమంలో వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాలబయన్న పాల్గొని పలు అంశాలపై పిల్లలకు వివరించారు. సమ్మర్‌క్యాంపుల నిర్వహణ ద్వారా చిన్నారుల్లో వినోదం, విజ్ఞానం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో కేవీ సుబ్బయ్య, ఆర్.రాంప్రసాద్‌రెడ్డి, ఎం.చంద్రశేఖర్‌రెడ్డి, గ్రంథాలయ నిర్వాహకురాలు ఉమాదేవి, పాఠకులు పాల్గొన్నారు.

విద్యార్థులను ఆకట్టుకుంటున్న జన విజ్ఞాన వేదిక సమ్మర్ క్యాంప్

సీనియర్ నాయకులు వెంకటేశ్వర్లు రిసోర్స్ పర్సన్స్ రంగనాయకులు, గఫూర్, కామేశ్వరమ్మ, నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో 'వేసవి వినోదం' పేరిట నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపులో గురువారం నాలుగవ రోజు వినోదం అనే ప్రత్యేక అంశానికి అంకితమైంది. ఇందులో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్, ఓరిగామి, మరియు క్రీడలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు సమీర్ బాష మాట్లాడుతూ విద్యార్థులు స్పోకెన్ ఇంగ్లీష్ తరగతుల్లో ప్రత్యేకంగా బేసిక్ కమ్యూనికేషన్ స్కిల్స్ ను అభ్యసించగా, క్రాఫ్ట్, ఓరిగామి ద్వారా చేతి పనులకు ప్రోత్సాహం లభించిందని, క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు బృందపాటితనాన్ని విద్యార్థులు నేర్చుకున్నారని పేర్కొన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులు పరదర్శిస్తున్న చురుకుదనం మరియు శ్రద్ధ నిర్వాహకులను ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక

ప్రభుత్వ భూములను తక్షణమే స్వాధీనం చేసుకోవాలి

- ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియా తమ అనుబంధ వెంచరైన భావన టౌన్షిప్ లోని ప్రభుత్వ భూములను కలెక్టర్ నివేదిక ఆధారంగా తక్షణమే స్వాధీనం చేసుకోవాలని ఇందులో పాత్రధారులైన అందరిపై అధికారులు, అనధికారులు క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం నాడు కడప ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చింతకొమ్మదిన్నె మండలం ఊటుకూరు గ్రామ పొలంలోని భావన టౌన్షిప్ ను ప్రభుత్వ భూములలో అక్రమంగా నిర్మించారని,ఈ విషయంపై గత వైసిపి ప్రభుత్వం లోను ఇప్పుడు ఆర్సిపి స్వతంత్రంగాను, కాంగ్రెస్ టిడిపి, సీపీఐ, ఇతర ప్రజా సంఘాలతో కలిసి అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. ఈ విచారణలో భావన టౌన్షిప్ లో 18:30 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉన్నట్లు నిర్ధారించారు. ఈ విషయాన్ని స్వయంగా కలెక్టర్, జెసి మా దృష్టికి, అట్లాగే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకువచ్చారు. కాని స్వాధీనం చేసుకోవడంలో ఆలస్యం జరుగుతుండడాన్ని రవిశంకర్ రెడ్డి ఆక్షేపించారు. బుద్ధ రియల్ ఎస్టేట్ మాఫియా సామాన్యమైన మాఫియా కాదన్నారు. గతంలో గూడూరు పొలంలో సర్వేనెంబర్1లో ఇలానే ప్రభుత్వ భూమి ఎకరా ఆక్రమించుకొని ఇల్లు నిర్మించారని అప్పటి కలెక్టర్ అనిల్ కుమార్ అది ప్రభుత్వమే నిర్ధారించి స్వయంగా దగ్గరుండి తొలగించిన తర్వాత మళ్లీ దానిని వాళ్ళు స్వాధీనం చేసుకున్నారని ఆయన అన్నారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకొని ఆన్లైన్ లో ప్రభుత్వ భూమి అని నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో స్వాధీనం చేసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభిస్తామని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో సభ్యులు మక్బూల్ భాష, నాయకులు లక్ష్మీదేవి, ప్రసాద్, బాల చెన్నయ్య, శంకరయ్య,వెంకటేష్, ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర-చెన్నూరు: మండలంలోని శేషయ్యగారిపల్లె వద్ద గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇరు వురు గాయపడినట్లు సిఐ కృష్ణారెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు చెన్నూరు కు చెందిన అతి కారి రాజేష్17), రాహుల్(17)లు ద్విచక్ర వాహనంపై కడప వైపు వెళుతుండగా శేషయ్య పల్లె వద్దకు రాగానే ముందు వెళుతున్న ఆల్విన్ వాహనాన్ని వెనక భాగంలో ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనం ద్వా రా కడప రిమ్స్ ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర-యర్రగుంట్ల: హనుమాన్ జయంతిని పురస్క రించుకొని విశ్వహిందు పరిషత్, భజరంగదళ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని పురవీధుల్లో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా జరిగింది. నడిఊరు రామాలయం వద్ద నుండి పట్టణంలోని ప్రధాన వీధు లలో శోభాయాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా నిర్వ హించిన డీజే వాయిద్యాలు, కోలాట నృత్యాలు ప్రజలను ఓలలాడించాయి. పెద్దఎత్తున బాణాసంచా పేలుళ్ల మధ్య ఆంజనేయస్వామి పట్టణ ప్రజలకు దర్శనమిచ్చాడు. ఆ యా వీధులలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రీఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందుపరిషత్, భజరంగదళ్ కార్యకర్తలతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సీనియర్ నాయకుడు లక్ష్మారెడ్డి వాస్తవాలు మాట్లాడితే మంచిది

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్: టిడిపిలో సీనియర్ నాయకుడు అని చెప్పుకునే ఆలం ఖాన్ పల్లె లక్ష్మీరెడ్డి వాస్తవాలు మాట్లాడితే మంచిదని టిడిపి నాయకులు సుబ్బారెడ్డి అన్నారు. బుధవారం కడపలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీలో సీనియర్ నాయకుడిని చెప్పుకునే లక్ష్మారెడ్డి ఏ రోజు పార్టీకి మంచి చేయలేదని, ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారు తప్ప ఇంకోటి చేయలేదని అని అన్నారు. పార్టీలు సీనియర్ అయిన ఏ రోజు పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయలేదని ఇతర పార్టీలతో కుమ్మక్కు రాజకీయాలు మాత్రమే చేశాడని అన్నారు. నువ్వు 2024 ఎన్నికల్లో నీకు సీటు రాకపోయే సరికి వైఎస్ఆర్ సీపీకి ఓటు వేయమని ఫోన్లో మాట్లాడింది నువ్వు కాదా టిడిపి ఎమ్మెల్యేను ఓడించడానికి వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులతో మాట్లాడిన ఆడియో వీడియో బయట పెడితే అది మార్ఫింగ్ చేశారని చెప్పడం సిగ్గుచేటు అది నిజమో కాదో నీ మనస్సాక్షికే తెలుసు అసెంబ్లీ ఎన్నికల్లో ఏనాడైనా నీ డివిజన్లో తెలుగుదేశం కు మెజార్టీ వచ్చిందా నీవు చేసిన తప్పులు కప్పించుకోవడానికి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డిని ఎమ్మెల్యే మాధవరెడ్డి పై అవస్తవాలు మాట్లాడడం నీకు మంచి పద్ధతి కాదన్నారు. పార్టీలో మేము కూడా సీనియర్లమే అయితే పార్టీ అధిష్టానానికి లోబడి పని చేస్తున్నాం నీ మాదిరిగా పార్టీకి మేము మోసం చేయలేదు కడప ఎయిర్పోర్ట్ లో కడప ఇన్చార్జి మాధవి రెడ్డి ఆమెకే టికెట్ ఇస్తున్నామని చంద్రబాబు నాయుడు చెప్పిన ఆమెకు వ్యతిరేకంగా పనిచేసింది నిజమా కాదా అని అన్నారు. తెలుగుదేశం పార్టీలో ఉంటూ ఎన్నికల్లో ఇతర పార్టీలకు పనిచేయడం నీ నైజం అందుకే 1999 జడ్పీ ఎన్నికల్లో పార్టీకి వ్యతిరేకంగా పనిచేసినందుకు నిన్ను పార్టీ నుండి సస్పెండ్ చేశారా లేదా చెప్పాలన్నారు. ఇప్పటికైనా లక్ష్మారెడ్డి బ్లాక్మెయిలింగ్ రాజకీయాలు మానుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కృష్ణారెడ్డి, పి.రాజా, చలపతి, చంద్రబాబు, శివారెడ్డి, బొమ్మిశెట్టి, కృష్ణారెడ్డి, పాల్గొన్నారు. పాల్గొన్నారు.

సకాలంలో రైతులకు రుణాలు మంజూరు చేయాలి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: అర్హులైన రైతుల కు రుణాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమ ల్ల రంగారెడ్డి, రైతు సంఘం రాయచోటి నియోజకవర్గ అధ్యక్షులు వడ్లమూడి హరి నాథ నాయుడు పేర్కొన్నారు. గురువారం స్థానిక ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ మేనే జర్‌తో కలిసి అర్హులైన రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మం డల వ్యాప్తంగా సన్న కారు చిన్న కారు రైతు లు కౌలు రైతులు అనేక ఆర్థిక ఇబ్బం దులతో వేసిన పంటలకు గిట్టుబాటు రాక పంటలు చేతికి రాక కష్టాలలో ఉన్న రైతుల కు బ్యాంకర్ల ద్వారా సకాలంలో రుణాలు మంజూరు రెన్యువల్ చేయడానికి బ్యాంకర్లు సహకరించాలని కోరారు.

నియోజకవర్గ అధ్యక్షురాలుగా లక్ష్మీనారాయణమ్మ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: నియోజ కవర్గ మహిళా విభాగం అధ్యక్షురాలుగా ఇసుక పాటి లక్ష్మీనారాయణ మ్మను వైయస్సార్ కాం గ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం నియమించింది. పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తున్న ఆ మెకు కీలక పదవి వరించింది.పార్టీ అధి ష్టాన వర్గం గుర్తించి రాజకీయ ప్రాధాన్యత కల్పిస్తూ నియోజకవర్గ మహిళా అధ్యక్షురా లిగా ఏకగ్రీవంగా నియమించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్సార్ కాం గ్రెస్ పార్టీలో ఒక కార్యకర్తగా ఉన్న నన్ను పార్టీ పెద్దలు నన్ను గుర్తించి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలిగా మరింత భాధ్యతలు నాపై పెట్టినందుకు నమ్మకంగా పని చేస్తా న్నారు. నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి పులి వెందుల శాసనసభ్యులు వైఎస్ జగన్ మో హన్ రెడ్డికి, రాజంపేట పార్లమెంట్ సభ్యు లు కేంద్ర మంత్రిత్వశాఖ సంప్రదింపుల కమిటీ (హెంశాఖ) సభ్యులు పెద్దిరెడ్డి వెం కట మిధున్‌రెడ్డికి, మండల పరిషత్ ఉపా ధ్యక్షులు రామిరెడ్డి ధ్వాజారెడ్డి కి,పార్టీ పెద్దల కు లక్ష్మీనారాయణమ్మ కృతజ్ఞతలు తెలియ జేసి నిజాయితీ చాటుకున్నారు.

హనుమాన్ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-సుండుపల్లి: మండల కేంద్రా నికి సమీపంలోని పెద్దబిలిజపల్లి గుట్టకాడబ లిజపల్లిలో దేవరగుట్టపై వెలిసివున్న శ్రీ ఆం జనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జ యంతి సందర్భంగా సీతారాముల కళ్యాణం లో జనసేనపార్టీ సీనియర్ నాయకులు రా మ శ్రీనివాస్ స్వామికి ప్రత్యేక పూజలు చేసారు అనంతరం దాతల సహకారంతో అన్నసంతర్పణ నిర్వహణలో భక్తాదులకు అందజేశారు. స్వామివారి తిరుణాల పురస్క రించుకుని రాత్రికి విద్యుత్ దీపాలంకర ణలతో కోలాటం డిజె డప్పు వాయిద్యాలు బాణసంచాలు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా తిరుణాల జరుపుతున్నారు.

పిల్లల కోసం మూడు రోజుల పాటు వేసవి శిబిరం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయ ము, కడప ఓం శాంతినగర్ సేవాకేంద్రం నందు పిల్లల కోసం ప్రత్యేకంగా వేసవి శిబిరం 3 రోజులు అనగా గురువారం నుండి శనివారం వరకు ఉదయం 9.00 గంటల నుండి మ. 12.30 ని.ల వరకు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమము ఆం ధ్ర, కర్ణాటక సబ్-జోన్ అదనపు ఇన్చార్జ్ రాజయోగిని బ్రహ్మకుమారి గీత దీదీ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డాక్టర్ రామి రెడ్డి, డాక్టర్ దినేష్, శివరాం టీచర్, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి, రాజయోగిని బ్రహ్మకుమారి గీత దీదీ జ్యోతి ప్రజ్వలన చేసి, పిల్లల కోసం ఏర్పాటుచేసిన వేసవి శిబిరంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న డాక్టర్ రామిరెడ్డి, డాక్టర్ దినేష్, శివరాం, ఆర్టీసీ రీజనల్ మేనేజర్ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ తాము చాలా ప్రశాంతతను అనుభవించా మన్నారు. పిల్లల ఉన్నతి కొరకు ఏర్పాటు చేసిన ఈ ఉచిత కార్యక్రమం చిన్నారులకు ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. మెడిటేషన్ ద్వారా ఏకాగ్రత పెరుగుతుందని, తద్వారా విలువ ఆధారిత విద్య, చదువులో మంచి పురోగతి సాధించ గలరని, యోగా, ధ్యానం మరియు ఇతర కార్యకలాపాల ద్వారా మానసిక ప్రశాంతత తద్వారా ఏకాగ్రత లభిస్తాయని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిం చడం చాలా సంతో షంగా ఉందని తెలియ జేశారు. అలాగే ఈ సదావకాశాన్ని పిల్లలం దరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియ జేశారు. అనంతరం రాజయోగిని బ్రహ్మకు మారి గీత దీదీ మాట్లా డుతూ "పిల్లల కోసం వేసవి శిబిరాలు ప్రతి సంవత్సరం నిర్వహిం చడం జరుగుచున్నద న్నారు. దీని ఉద్దేశ్యం పిల్లలలో సానుకూల విలువలను కలిగించ డం, మానసిక శ్రేయస్సును పెంచడం పిల్లల పెరుగుదలకు సహాయక వాతావరణాన్ని అందించడం జరుగుతోందన్నారు. ఇందులో పాల్గొనేవారు అంతర్గత శాంతిని మరియు దృష్టిని పెంపొం దించడానికి రాజయోగ మెడిటేషన్ పద్ధతుల ను నేర్చుకుంటారన్నారు. పిల్లలు కళ, విలు వలతో కూడిన పాటలు, ఆటలు వంటి సృజ నాత్మక సాధనలలో పాల్గొంటారు." చివరిగా ముఖ్య అతిథులకు ఈశ్వరీయ కానుకను రాజయోగిని బ్రహ్మకుమారి గీతదీదీ అందజేశారు.

వైభవంగా హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామపంచాయతీ అరవ పల్లె టంగుటూరు ప్రకాశం వీధిలో వెలసిన వద్ద ఆంజనేయ స్వామి దేవస్థానం నందు గురువారం ఉదయం శ్రీ హనుమాన్ జయంతిని పురస్కరించుకొని వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. పండితులు నాగరాజా శర్మ ఆధ్వర్యంలో ఉదయం 10:30 గంటలకు స్వామికి పంచామృత అభిషేకం, 11 గంటలకు హనుమత్ వ్రతము, కుంకుమార్చన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామిని వడలు, తమలపాకులు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. మధ్యాహ్నం భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సాయంత్రం శ్రీ హనుమాన్ ఊరేగింపు జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విజయవంతంగా మినీ మహానాడు

విశాలాంధ్ర-సుండుపల్లె: విజయవంతంగా తెలుగుదేశం పార్టీ మినీ మహానాడు రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు సారధ్యంలో వైభవంగా జరిగింది.ఈ కార్యక్రమంలో సుండుపల్లి మండల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మండల టీడీపీ అధ్యక్షుడు కల్లె రెడ్డప్ప, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ రాజు, పార్టీ సీనియర్ నాయకులు శివరాం నాయుడు, మాజీ ఎంపీటీసీ మోహన్ నాయుడు, బీసీ నాయకులు బెల్లాల రమణ ఐటిడీపీ ఎల్వి రమణ, ఎస్సీ సెల్ అధ్యక్షులు చంద్రమౌళి, వరుణ్ రంగోపాల్ నాయుడు, మంగిరి సురేష్, మల్లికార్జున, ఐ-టీడీపీ అధికార ప్రతినిధి కిరణ్,స్కూల్ కమిటీ ఛైర్మన్ గోష్ మండల యువత అధ్యక్షుడు సురేష్ తదితర ముఖ్య నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమం జాతియ స్థాయిలో టీడీపీ స్ఫూర్తిని ప్రతిబింబిం చేదిగా, ఉత్సాహభరితంగా సాగింది. ఈ మినీ మహానాడులో సుండుపల్లె మండలం లోని ప్రధాన సమస్యలు అర్ధాంతరంగా ఆగిపోయిన రాయచోటి సుండుపల్లె డబల్ రోడ్డు విస్తరణ పనులు పునః ప్రారంభం, మండల ప్రజలకు శాశ్వత మంచినీటి పథకం రోడ్లమడుగు పథకం, గత దశాబ్దాల కాలంగా మండలంలో డ్రైనేజీ వ్యవస్థ పై ప్రక్షాళన, ఝరికోన ప్రాజెక్టు నుండి కుడి ఎడమ కాలువలు సాగునీరు తాగునీరు, వంటి ప్రధాన సమస్యలపై తీర్మానం చేసినట్లు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు కల్లె రెడ్డప్ప పేర్కొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన మంచూరు

విశాలాంధ్ర-అట్లూరు: ఉమ్మడి కడప జిల్లా సహకార బ్యాంక్ నూతన చైర్మన్‌గా నియమితులైన మంచూరు సూర్యనారాయణ రెడ్డి రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ యాదవ్ ను బద్వేల్ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త (ఇంచార్జ్) యువ నాయకుడు మాజీ ఎమ్మెల్యే విజయమ్మ తనయుడు రితీష్ కుమార్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సహకార బ్యాంక్ పదవుల్లో భాగంగా ఉమ్మడి కడప జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా నియమితులైన మంచూరు సూర్యనారాయణ రెడ్డి, రితీష్ రెడ్డిలతో కలిసి కడపఆర్ ఎం బి బంగ్లాలోమహానాడు నిర్వహణ పరిశీలన కోసం వచ్చిన పల్లా శ్రీనివాస్ యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేశారు. తనకు పదవి వచ్చేందుకు కృషిచేసిన అందరికీ మంచూరు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అట్లూరు మండల క్రియాశీల నాయకులు అరవ శ్రీనివాసులరెడ్డి, సూర్య ప్రతాప్ రెడ్డి, అట్లూరు మండల ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, శ్రీకాంత్ రెడ్డి, రాధాకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లక్ష మంది పైచిలుకు ప్రజలకు భోజన వసతి ఏర్పాట్లు

విశాలాంధ్ర-రామాపురం: ఈనెల 27, 28, 29 తేదీలలో కడప పట్టణం, పబ్బాపురం, సమీపంలో జరిగే మహానాడు కార్యక్రమానికి సంబంధించి రామాపురం మీదుగా వెళ్లే టిడిపి నాయకులు కార్యకర్తలు, టిడిపి కుటుంబ సభ్యులందరికీ భోజనం వసతి ఏర్పాటు చేసేందుకు గురువారం రాత్రి రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గువ్వలచెరువు సమీపంలో భోజన వసతి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి ప్రజలు విశేష సంఖ్యల హాజరు కావడం జరుగుతుందన్నారు. మొట్టమొదటిసారిగా కడప జిల్లాలో జరిగే మహానాడుకు రామాపురం మండలం, గువ్వలచెరువు మీదుగా వెళ్లే లక్ష మందికి పైచిలుకు ప్రజలకు భోజన వసతి ఏర్పాట్లు చేయాలని ఏర్పాట్లు పక్కాగా పకడ్బందీగా ఉండాలని డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి భోజన వసతికి సంబంధించిన స్థల పరిశీలన చేశారు.

పేదలకు అండ ఎర్రజెండా: సిపిఐ

విశాలాంధ్ర-రైల్వేకోడూరు: పేద, బడుగు, బల హీన వర్గాలకు ఎర్రజెండా అండ అని ఎపిఎం డిసి ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటియు సి)జనరల్ సెక్రటరీ పోకూరు మురళి పేర్కొ న్నారు. మంగంపేట గ్రామ పంచాయితీలోని కొత్త అగ్రహారంలో గురువారం ఉదయం పో కూరు మురళి అధ్యక్షతన జరిగిన సిపిఐ గ్రా మశాఖ మహాసభలో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ పేదల స మస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడే పార్టీ భారత కమ్యూనిస్ట్ పార్టీ (సిపిఐ) అన్నా రు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెర వేర్చకుండా కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చేవరకు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రభు త్వ సంస్థలను ప్రయివేటు పరం కాకుండా కాపాడుకుందామన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య మాట్లాడుతూ అర్హు లైన పేదలకు రేషన్ కార్డులు, వృద్ధాప్య వితం తు పింఛన్లు వ్యవసాయ బంజరు భూములు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మహసభ లో సిపిఐ మండల కార్యదర్శి నాగమ్మ, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు డి రాజశేఖర్, డిహెచ్ పిఎస్ నియోజకవర్గ కార్యదర్శి మోడి శివయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేశ్వరరావు, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు ఎన్ సరోజమ్మ, బికెఎంయు ఎం జయరామయ్య, నియోజకవర్గ కార్యదర్శి ఎం కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు. సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య సిపిఐ జెండా ఆవిష్కరించారు.

నిండు నూరేళ్లు చల్లగా ఉండాలి

విశాలాంధ్ర-వీరబల్లి: పెళ్లి కుమారుడు పెళ్లి కుమార్తె నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. వీరబల్లి పంచాయితీ నాయిని వారి పల్లెకు చెందిన అశోక్ నాయుడు, నాగ మున్నెమ్మల కుమార్తె రామలక్ష్మి వివాహ సందర్భంగా ఎంపీపీ ఇంటికి వెళ్లి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కారంరెడ్డి రమణయ్య దంపత లు అశోక్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

ఎయిడ్స్‌పై అవగాహన

విశాలాంధ్ర-జమ్మలమడుగు: పట్టణంలోని పశువుల సంత నందు హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ప్రాజెక్టు మేనేజర్ పి. సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ మరియు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆదేశాల మేరకు చైతన్య ఎడ్యుకేషనల్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటి ఆధ్వర్యంలో జయశంకర్ కళాకారుల బృందం ద్వారా హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై వీధినా టక రూపంలో అవగాహన కల్పించారు. ఇం దులో భాగంగా హెచ్.ఐ.వి./ఎయిడ్స్/ టి.బి. గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని సురక్షితం కానీ లైంగిక సంబంధాల ద్వారా,కలుషిత సూదులు, సిరంజీల ద్వారా, కలుషిత రక్త మార్పిడి ద్వారా, హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి, హెచ్.ఐ.వి 2017 యాక్ట్ గురించి వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు అవగాహన కలిగించారు. హెచ్ఐవి సోకిన వ్యక్తిని వివక్షకు గురిచేయరాదని, హెచ్ఐవి సోకిన ప్రతి వ్యక్తికి ఏ.ఆర్.టి సెంటరులో ఉచితంగా మందులు ఇస్తారని, హెచ్.ఐ.వి /ఎయిడ్స్‌పై సమాచారం, సలహాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1097 కు కాల్ చేసి సందేహాలను తీర్చుకోవచ్చు అని వీధి నాటక రూపంలో జయ శంకర్ కళాబృందం తెలిపారు. ఈ కార్యక్రమం పుల్లయ్య, సిఇఆర్డిఎస్ సిబ్బంది శోభ, భారతి పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితుల పరిష్కారానికి ఐక్యమవుదాం

- రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు

విశాలాంధ్ర-కడప రూరల్: అగ్రిగోల్డ్ కష్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీపీఐ పార్టీ కార్యాలయం, చిలకల బావి వీధి, కడప లో గురువారం అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో వి.తిరుపతిరావు, బివి చంద్రశేఖర రావు మాట్లాడుతూ విజయవాడలో మహా విజ్ఞాపన దీక్ష మరియు కన్నీటి పాదయాత్ర దీక్షల ఫలితంగా కూటమి ప్రభుత్వం అసోసియేషన్ నాయకులతో చర్చలు జరిపింది అని తెలియజేశారు. అధికారులు అసోసియేషన్ నాయకులతో పీపీటీ ప్రజెంటేషన్ తో తెలియజేస్తూ ఆస్తులు ఎక్కడెక్కడ ఉన్నవో వాటిని పరిరక్షిస్తూ వేలంపాటలకు వేగవంతంగా సిద్ధం చేస్తుందని అధికారులు తెలియజేశారు. అసోసియేషన్ బాధ్యులం తా ఇంకా బినామీ ప్రాపర్టీ ఉంటే వెలికి తీసి సిఐడి అధికారులకు తెలియజేయాలన్నారు. సిఐడీ అధికారులు కూడా బాధితులకు పరిష్కారం చేసే దిశలో జాప్యం జరగకుండా వేగవంతం చేయాలని కోరారు.కడప జిల్లా అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం బాధితులకు న్యాయం చేస్తారని నమ్ముతున్నాం. నమ్మకాన్ని వమ్ము చేయకుండా చూడాలని, బాధితులను మరలా రోడ్ల మీదకు తీసుకు రావద్దని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుబ్బరాజు, నూకల వెంకటేశ్వర్లు, భాగ్యమ్మ, రాజశేఖర్, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

విశాలాంధ్ర-సుండుపల్లె: మండలం పరిధిలోని వివిధ గ్రామాలలో పారిశుద్ధం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని బిసి జిల్లా అధికారి సురేష్ తో పాటు మండల ప్రత్యేక అధికారి సురేష్ బాబు పంచాయతీ సెక్రెటరీలు ఇంటింటి అవగాహన కార్యక్రమాన్ని గురువారం మండలంలోని, భాగంపల్లి, మడితాడు, పేదినేనికాలువ, ఈడిగపల్లి గ్రామాలను సందర్శించి అక్కడ చెత్త సేకరణ గురించి తడి చెత్త పొడి చెత్త ఇంటిదగ్గరే వేరు చేసి ఇవ్వాలని గ్రామస్తులకు తెలియజేశారు. ఎస్ డబ్ల్యు పిసిలను సందర్శించి వాటి పనితీరును అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సురేష్ బాబు,పంచాయతీ కార్యదర్శులు రామ్మోహన్, ఆనంద్, శ్రీనాథరెడ్డి, పాల్గుణ, వంశీ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

జవాన్ మురళి నాయక్ మృతికి సంఘీభావంగా తిరంగ ర్యాలీ

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి: ఇటీవల భారత్ పాకిస్తాన్ మధ్య జరిగిన యుద్ధం ఆపరేషన్ సింధూర్‌లో ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లాకు చెందిన దేశ జవాన్ మురళీ నాయక్ మృతికి సంఘీభావంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు టీడీపీ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా తిరంగ ర్యాలీని నిర్వహించారు. మండలంలోని కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ ఎనలేని దేశభక్తిని చాటుతూ ఉగ్రవాద కాల్పుల్లో మృతి చెందిన జవాన్ మురళి నాయక్ మృతికి సంఘీభావంగా ఉగ్రదాడిలో అమరులైన భారత జవాన్లను స్మరించుకుంటూ మురళి నాయక్ అమర హై, భారత్ మాతాకీ జై అంటూ జాతీయ జెండాలతో స్థానిక తహసీల్దార్ ఆఫీస్ నుండి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గ టీడీపీ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి పాల్గొని జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మూడు రోడ్లకూడలి వద్ద జవాన్ మురళి నాయక్‌కి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో లక్కిరెడ్డిపల్లి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, మాజీ జెడ్పిటిసి రెడ్డియ్య యాదవ్, బీజేపీ మండల అధ్యక్షుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కొండూరు వెంకట్రామ రాజు, రాజంపేట డాక్టర్ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎండి షఫీ నాయక్, షేక్ ఆరీఫ్, సయ్యద్ మసూద్, ముక్తార అహ్మద్, కూటమి నాయకులు, మండల అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

ఎర్రచందనం అక్రమ రవాణా ప్రయత్నం భగ్నం

విశాలాంధ్ర-కడప: డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ వినీత్‌కుమార్ ఆదేశాల మేరకు గురువారం ఉదయం కడప ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రసాద్ నేతృత్వంలో, మామిళ్ళపల్లి డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ ఓబులేసు, మద్దిమడుగు సెక్షన్ ఆఫీసర్ షకీల్, మద్దిమడుగు ఈస్ట్ బీట్ ఎఫ్‌బీఓలు కిషోర్‌కుమార్, చౌదయ్య, నందిని, శోభా రాణి, ప్రొటెక్షన్ వాచర్లు కలిసి ప్రత్యేక గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో చనుల బల్లి బావి ప్రాంతంలో తమిళ కూలీలు ఎర్రచందనం దుంగలను అక్రమంగా తరలిస్తున్నారని సమాచారం రాగా, వెంటనే అక్కడికి చేరుకొని గాలించగా, ఒక తమిళ వ్యక్తిని పట్టుకున్నారు. అతని వివరాలు: రామన్ ఆండి సన్నాఫ్ ఆండీ, కుదుం తంబి నాదం కొత్తంపట్టి గ్రామం, ధర్మపురి జిల్లా, తమిళనాడు రాష్ట్రం. మిగతా వ్యక్తులు పరారయ్యారు. ఆ ప్రాంతంలో 294 కిలోలు బరువు 10ఎర్ర చందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్‌లో వనశాఖ అధికారులు సమర్ధవంతంగా పాల్గొన్నారు. ఇన్సిడెంట్‌లో సంబంధం ఉన్న పరారీలో ఉన్న నిందితులు, ఇతరులను గుర్తించి పట్టుకునే దిశగా మరింత దర్యాప్తు కొనసాగుతోంది.

మానవత్వం చాటుకున్న టిడిపి యువనేత

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం: మండలం పరిధిలో మల్లేపల్లె పంచాయతీ ఎద్దులాయపల్లి గ్రామానికి చెందినట పెగడ వెంకటేశ్వర్లు పుట్టుకతోనే అంగవైకల్యం కలిగి ఉండడంతో పూర్తిగా నడవలేని పరిస్థితి తన తల్లి కూడా పూర్తిగా మంచానికి పరిమితం కావడంతో కుటుంబ పోషణ భారం అయింది. దాతలు ఎవరైనా తమను ఆదుకోవాలని సోషల్ మీడియా ద్వారా తెలియజేయడంతో స్పందించిన టిడిపి మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు బాధితులకు 5000రూపాయల ఆర్థిక సాయం, ఒక నెలకు సరిపడా నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా తమను ఆర్థికంగా ఆదుకున్న బి.మఠం మండల యువ నాయకులు కానాల మల్లికార్జున రెడ్డికి పెగడ వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, చెన్నుపల్లి జయరామిరెడ్డి, గుజ్జు రామాంజనేయులు, పుటాల శివయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రద్ధ పెడితే గణితంలో మంచి మార్కులు సాధించొచ్చు: సుబ్రహ్మణ్యం

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నేడు వేసవి విజ్ఞానం తరగతుల్లో విద్యార్థులకు మాథ్స్ టీచర్ తుంగసుబ్రహ్మణ్యం గారు శులభ శైలిలో గణితం ఎలా నేర్చుకోవాలో విద్యార్థులకు నేర్పించారు, విద్యార్థులు కొంత శ్రద్ధ పెడితే గణితంలో మంచి మార్కులు సాధించొచ్చు అని తెలియచెప్పారు. అన్నింటి కంటే గణితం సబ్జెక్ట్ సులభంగా అర్థం చేసుకోవచ్చని తెలియ తెలియజేసారు. ఉదయం కథ సమయంలో విద్యార్థులతో కథలు చదివించడం జరిగింది. అనంతరం విద్యార్థులతో వ్యాయమ ఉపాధ్యాయుని భారతి విద్యార్థులతో యోగా, ఇండోర్ గేమ్స్ ఆడించడం జరిగింది ఈ సమ్మర్ క్యాంపుకు పట్టణంలోని వివిధ స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్య లో హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా కేంద్ర గ్రంథాలయ సిబ్బంది లైబ్రేరియన్ సుబ్రహ్మణ్యం, జేమ్స్, రికార్డ్ అసిస్టెంట్ గౌస్, రమణ, సుబ్బమ్మ, పాఠకులు, విద్యార్థుల తల్లి తండ్రులు తదితరులు హాజరుయ్యారు.

సమకాలీన రాజకీయాలల్లో నారా లోకేష్ ఒక యువకెరటం

విశాలాంధ్ర-వేంపల్లి: సమకాలీన రాజకీయాలల్లో మంత్రి నారా లోకేష్ ఒక యువ కెరటమని టిడిపి మండల కన్వీనరు రామమునిరెడ్డి కొనియాడారు. స్థానిక టిడిపి కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విద్యారంగంలో గత వైసిపి ప్రభుత్వం చేసిన తప్పిదాలను గాడిలో పెట్టేందుకు మంత్రి లోకేష్ కృషి చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో ఒక్క విద్యారంమే కాకుండా అన్ని రంగాలు నిర్వీర్యమైయ్యాయని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వ హయాంలో దాడులు, దౌర్జన్యాలు, దోచుకోవడం దాచుకోవడం మినహా అభివృద్ధి శూన్యమన్నారు. జగన్ హయాంలో లిక్కర్, మైనింగ్, ఇసుక, మద్యం ఇలా ఏ ఒక్క రంగాన్ని వదల్లేదన్నారు. అన్నిటా జరిగిన స్కాములు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నాయన్నారు. తప్పు చేసిన వారు ఎవ్వరూ తప్పించుకోలేరని ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నారన్నారు. కావున చేసిన పాపాలకు ఫలితం తప్పక అనుభవింపక మానదన్నారు. భవిష్యత్‌లో నారా లోకేష్ మరింత ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో తెలంగాణ వలి, నామా వేణుకుమార్, మడక శ్రీనివాసులు, డక్కా రమేష్, మహ్మద్‌లు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల రెడ్డి అరెస్టును తీవ్రంగా ఖండించిన డీసీసీ అధ్యక్షురాలు ఎన్‌డి విజయ జ్యోతి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్: విశాఖపట్నంలో వై.ఎస్. షర్మిల రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేసిన తీరును జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి తీవ్రంగా ఖండించారు. గురువారం కడప నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగార కార్మికుల పక్షంగా శాంతియుతంగా నిరాహార దీక్ష చేపట్టిన సమయంలో షర్మిల రెడ్డి దీక్షను భంగపరచడం, ఆమెను అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విరుద్ధమని ఆమె పేర్కొన్నారు."భారతదేశం వంటి ప్రజాస్వామ్య రాజ్యంలో ప్రతి పౌరునికి ప్రజా సమస్యలపై శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించింది. అలాంటి సమయంలో షర్మిల రెడ్డిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకే విరుద్ధం," అని విజయ జ్యోతి అన్నారు.విశాఖ ఉక్కు కర్మాగార కార్మికులు తమ జీవిత, భవిష్యత్తు కోసం పోరాడుతున్న సమయంలో, వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం గౌరవించి, ప్రజాస్వామ్య హక్కులను రక్షించాలని ఆమె డిమాండ్ చేశారు.

రైతులను మోసం చేసిన మొక్కజొన్న కంపెనీ ఆర్గనైజర్‌ని అరెస్టు చేయాలి -ఏఐవైఎఫ్

విశాలాంధ్ర - బ్రహ్మంగారిమఠం : బి,మఠం మండల పరిధిలోని ఉన్న మల్లేగుడిపాడు నందు లిమోగ్రీన్ అనే కంపెనీ వారు మొక్కజొన్న పంట వేయండి మీకు మంచి లాభాలోస్తాయి అని మాకు అబద్ధపు మాటలు చెప్పి మీకు పంట బాగా పండితే 1 టన్నుకు 34000 ఎకరాకు 3నుండి 4 టన్నులు అవుతాయి.ఒకవేళ పంట రాకపోతే మీకు నష్టపరిహారం ఎకరాకు 70000 ఇస్తాం అని చెప్పడంతో పెద్దుల్లపల్లి ప్రభాకర్,పెద్దుల్లపల్లి సుధాకర్, పెద్దుల్లపల్లి ఓబులేసు, పెద్దుల్లపల్లి జోజప్ప అను మేము నలుగురం నమ్మి పంట వేయడం జరిగింది. పోరుమామిళ్ళకు చెందిన మొక్కజొన్న,క్రాసింగ్ సొద్ద పంటలకు ఆర్గనైజర్ గా వ్యవహరిస్తున్న గురివి రెడ్డి మొబైల్ (9985453452) అనే వ్యక్తి మాకు విత్తనాలు పెట్టుబడిగా ఎకరాకు 10000 చొప్పున మొత్తం 20 ఎకరాలు పంట వేయడం జరిగింది. గురివిరెడ్డి అనే వ్యక్తి బద్వేలు కు చెందిన సత్తార్,జగదీశ్వర్ రెడ్డి అనే వ్యక్తుల ద్వారా విత్తనాలు ఇప్పించి తర్వాత గురివిరెడ్డి అనే వ్యక్తి ఇంక ఉంటే 50 ఎకరాలు పెట్టించు నీకు ఎక్కువ కమిషన్ ఇస్తాం అని నాకు చెప్పడంతో నేను ప్రస్తుతానికి ఇది చూద్దాం బాగుంటే ఇంకోసారి వేపిస్తలే అని చెప్పడం జరిగింది. మేము అగ్రిమెంట్ రసుకుందాం అని అడిగితే అగ్రిమెంట్‌తో ఏమి పని మేము మీకు డబ్బులు ఇస్తాం లే అని నమ్మబలికారు. అగ్రిమెంట్ రాయలేదు.మాకు నకిలీ విత్తనాలు నకిలీ మందులు నకిలీ ఎరువులు అవి కూడా సమయానికి ఇవ్వకుండా సమయం దాటిపోయిన పది రోజుల తర్వాత ఇవ్వడంతో మాకు సరిగా పంట పండలేదు.పంట సరిగా పండలేదు వచ్చిన కంకులు కోయండి మీకు నష్టపరిహారం ఇస్తాం అని చెప్పి కంకులు కోసుకొని వెళ్ళినారు.నాలుగు నెలలు మేము కష్టపడి మేము మళ్ళీ బయట అప్పు చేసి పంట పండించాము.కానీ పంట సరిగా పండలేదు. గురివిరెడ్డీ మా ఇంటిదగ్గర కి వచ్చి పంట ఐనకాడికి కంకులు కోయండి మేము తీసుకెల్లిన 20 రోజుల నుండి నెల లోపు మీకు నష్టపరిహారం వస్తది అని కంకులు కోసుకొని వెళ్ళారు.ఇప్పుడు 2 నెలలు అవుతున్న డబ్బులు అడుగుతుంటే మీకు డబ్బులు రాదు మీరే మాకు బాకీ మాదిగ లంజా కొడకల్లారా మీరే మొత్తం పోగొట్టినారు.మాదేం తప్పులేదు మేము ఎలాంటి డబ్బులు ఇవ్వము మీ దిక్కున్న చోట చెప్పుకోండి.కులం తక్కువ నా కొడుకుల్లార మీకేంటి మేము డబ్బులు కట్టేది అని మాపై దుర్భాషలాడుతూ మమ్మల్ని బెదిరిస్తున్నారు.సమయానికి మందులు, ఎరువులు ఇవ్వకపోవడంతో పంట సరిగా పండలేదు ఆ పంటను క్రమంగా చూడాల్సిన లిమోగ్రీన్ కంపెనీ వారు సరిగా పట్టించుకోక పంట రాలేదు దీనికి మమ్మల్ని బాధ్యులని చేస్తూ మాకు డబ్బులు ఇవ్వకపోవడం కాకుండా మాపై దుర్భాషలాడుతూ మమ్మల్ని నీచంగా మాట్లాడుతున్నారు. ఈ లిమొగ్రీన్ కంపెనీ వారు మాకే కాకుండా బద్వేలు,మఠం, పోరుమామిళ్ళ, కాశినాయన,కలసపాడు, బి.కోడూరు మండలాల్లో వందల ఎకరాల్లో మొక్కజొన్న నటించి రైతులను ఇదేవిధంగా మోసం చేస్తున్నారు. జిల్లా ఎస్పీ గారు మరియు మైదుకూరు డీఎస్పీ మాపై దయవుంచి కంపెనీ పై చర్యలు తీసుకొని మాకు నష్టపరిహారం ఇప్పించి మమ్మల్ని తిట్టి మాపై కులం పేరుతో దుర్భశలాడిన ఆర్గనైజర్ గురివిరెడ్డిపై ఎస్సీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరారు.

కరువు, వలసలు, ఆత్మహత్యల విముక్తికి కడప ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుకై

24న జరిగే ఉక్కు సాధన సదస్సు జయప్రదం చేయండి :సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర

విశాలాంధ్ర-కడప రూరల్ : ఈనెల 26 నుండి 29వరకు కడపలో టిడిపి మహానాడు జరుగుతున్న నేపద్యంలో జిల్లా ప్రజల ఆకాంక్ష కడపలో ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ 24న శనివారం ఉదయం 10 గంటలకు కడప ప్రెస్క్లబ్లో జరుగు ఉక్కుసాదన సధస్సును జయప్రదం చేయాలని గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్య కరువులతో తల్లడిల్లుతున్న రాయలసీమ కేంద్ర బిందువు కడప జిల్లాలో 20వేల కోట్ల అంచనా వ్యయంతో, 10లక్షల టన్నులు సామర్థ్యంతో ప్రత్యక్షంగా 25వేలు, పరోక్షంగా 1 లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలన్న సంకల్పంతో దివంగత ముఖ్యమంత్రి డా. వై.యస్. రాజశేఖర్ రెడ్డి 2007 జూన్ 10వ తేదిన జమ్మలమడుగు మండలం, వేమగుంటపల్లి, తుముగుంటపల్లి, బొమ్మేపల్లి, అంబవరం, చిటిమిటిచింతల వద్ద ఓబుళాపురం మైనింగ్ కంపెనీ (ఒయంసి) అధినేత గాలి జనార్ధన్ రెడ్డి అధ్వర్యంలో బ్రహ్మణి ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి శంఖుస్థాన చేశారు. ఒప్పందం ప్రకారం స్టీల్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేయకుండా ప్రభుత్వ నిభందనలను ఉల్లంఘించారన్న ఆరోపణలతో కేటాయింపులన్నీ రద్దు చేయబడ్డాయి. బ్రహ్మణి స్టీల్ ప్లాంట్ స్థానంలో ప్రభుత్వమే ఉక్కు ఫ్యాక్టరీ చేపట్టాలని సిపిఐ, ప్రజాసంఘాల నేతృత్వంలో ధర్నాలు, పికెటింగ్లు, నిరాహారదీక్షలు, పాదయాత్రలు, సంతకాల సేకరణ, మానవహారాలు రౌండ్ టేబుల్ సమావేశాలు దశలవారి పోరాటాలు చేపట్టి సియం నుండి పియం వరకూ కదిలించడం వల్ల 2014లో మార్చి 1న రాష్ట్ర విభజన బిల్లులో ఉక్కుఫ్యాక్టరీ చేర్చడం జరిగింది. రాష్ట్ర విభజనానంతరం 2014 మే 7న జరిగన సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో నారా చంద్రబాబునాయుడు కేంద్రంలో మోడీ అధికారంలోకి రావడం జరిగింది. రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచన ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటుకు కేంద్రం సుముఖత వ్యక్తం చేయలేదని, రాష్ట్ర ప్రభుత్వమే 2018 డిసెంబర్ 27న మైలవరం మండలం, కంబాలదిన్నెలో 18000 కోట్ల అంచనా వ్యయంతో 30 లక్షల టన్నుల సామర్థ్యంతో రాయలసీమ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి శంఖుస్థాపన చేసి 3000 ఎకరాల భూమిని కేటాయించింది. 2019 ఏప్రిల్ 11న జరిగిన సాధారణ ఎన్నికల్లో వై.యస్. జగన్ మోహన్రెడ్డి అధికారంలోకి రావడంతో 2019 డిసెంబర్ 23న జమ్మలమడుగు మండలం, సున్నపురాల్లపల్లె వద్ద 15000 కోట్ల అంచనా వ్యయంతో, 30 లక్షల టన్నుల సామర్థ్యంతో ఏపి ఇంటిగ్రేటెడ్ హైగ్రేడ్ స్టీల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ముచ్చటగా మూడో ముఖ్యమంత్రి శంఖుస్థాపన చేశాడు.

ఫ్యాక్టరీ కోసమని మరో 3వేల ఎకరాల భూమిని, ఏపిఎంసి ద్వారా ఓబుళాపురం మైనింగ్ గనులు, గండికోటనుండి నీటిని కేటాయించి మూడు సంవత్సరాలయినా ఎలాంటి నిర్మాణానికి నోచుకోలేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్.కె రామకృష్ణ నేతృత్వంలో చేపట్టిన పాదయాత్రతో రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలమీద జె. ఎస్. డబ్లు (జిందాల్) స్టీల్ యాజమాన్యంతో ఒప్పందం చేసుకుని నాలుగోసారి శంఖుస్థాపన చేశారు కానీ నిర్మాణం చేయలేకపోయారు. పది సంవత్సరాల మోడీ పాలనలో రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచిన అంశాల్లో ముఖ్యమైన ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటుపై తీవ్రమైన నిర్లక్ష్యం చేసింది. ప్రస్తుతం కేంద్రంలో, రాష్ట్రంలో ఎన్‌ఏఏ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్నది, టిడిపి సహకారంతో మూడో సారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం విభజన హామీలపై చర్యలు తీసుకునేటట్లు వత్తిడి తీసుకురావాల్సిన అవసరమున్నది. అవకాశవాద రాజకీయాలతో వెనకబడిన రాయలసీమను విస్మరిస్తే వేర్పాటువాద ఉద్యమాలకు ఆజ్యం పోసినట్లే అవతుంది. గడచిన నాలుగు దశాబ్దాలుగా జిల్లాలో పట్టమని 10వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే ఒక్కటంటే ఒక్క ఫ్యాక్టరీ కూడా ఎర్పాటు కాలేదు. జిల్లాలో ఉన్న చెన్నూరు చెక్కర ఫ్యాక్టరీ, ప్రొద్దుటూరు పాలకేంద్రం, నందలూరు ఆల్విన్, స్పిన్నింగ్ మిల్లులు, కెమికల్ ఫ్యాక్టరీలు, చిన్నా చితక పరిశ్రమలు మూతపడి అందులో పనిచేసేవారు వీదినపడ్డారు. ఇటీవల పాలక ప్రభుత్వాలు తీసుకు వచ్చిన సంస్కరణల నేపద్యంలో ప్రవేటు రంగంలో ఇబ్బడిముబ్బడిగా ప్రవేటు విద్యాసంస్థలు రావడంతో ప్రతి ఏటా డిగ్రీ పట్టాలు చేతపట్టుకుని పట్టణాలకు వలసపోయి అరకొర వేతనాలతో అర్థాకలితో అలమటిస్తున్నారు. ఈ నేపద్యంలో తరతరాలుగా దగాపడ్డ, వెనకబడ్డ రాయలసీమలో కడప ఉక్కుఫ్యాక్టరీ ఏర్పాటు కోసం, బావితరాల భవిష్యత్ కోసం ప్రభుత్వంపై వత్తిడి తీసుకు వచ్చేందుకు ఈనెల 24న ప్రెస్ క్లబ్లో నిర్వహిస్తున్న ఉక్కుసాధన సధస్సు జయప్రధం చేయాలని వారు కోరారు.

కట్టుబట్టలతో నిలువనీడ కోల్పోయిన పిచ్చమ్మ కుటుంబం.. ఈ పాపం పోలీసులదే..

- రిమ్స్ సిఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయాలి
- ఈ అమానుష ఘటనకు కారకులైన కాల్ మనీ దందా బాల గురవయ్య
- మరో 10 మందితో పాటు రిమ్స్ సిఐ, ఎస్ఐలపై సైతం కేసులు నమోదు చేయాలి

కలెక్టరేట్ వద్ద జరిగిన ధర్నాలో -అఖిలపక్ష నేతల డిమాండ్..

విశాలాంధ్ర-కడప రూరల్: పెరాలసిస్ సోకిన కూతురుతో కలసి జీవిస్తున్న దళిత వృద్ధురాలు పిచ్చమ్మపై దాడి చేసి ఇంట్లోంచి గెంటేసి, ఇంటి సామాన్లన్ని ఎత్తుకెళ్లి బీగం వేసుకున్న కాల్ మనీ దందాపై చర్యలు కోరుతూ జిల్లా ఎస్పీ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో విన్నవించిన రెండు రోజుల్లోనే మరో మారు పిచ్చమ్మ పై దాడి చేసి నివాసిత ఇంటిని సైతం నిట్ట నిలువునా జెసిబి తో కూల్చి నేలమట్టం చేయడం దుర్మార్గమని ఈ అమానుష ఘటనకు కారకులైన బాల గురవయ్య మరో పది మందిపై ఈ ఘటనపై నిర్లక్ష్యం వహించి అక్రమార్కులకు అండగా నిలిచిన రిమ్స్ సిఐ, ఎస్సైలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, వారిని సస్పెండ్ చేయాలని అఖిలపక్ష నేతలు సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, ఏసీ ఎస్టీ రాయలసీమ మనవహక్కుల వేదిక నేత జేవి రమణ, బీసీ మహాసభ అవ్వారు మల్లికార్జున, ఆర్పీపీ నేత ప్రసాద్, సిహెచ్ ఆర్ డి శివారెడ్డి, ఆప్ శ్రీనివాసులు, లోక్ సత్తా శ్రీకృష్ణ, హేతువాద సంఘం నేత సిఆర్‌వి ప్రసాద్, గ్రేటర్ రాయలసీమ అభివృద్ధి వేదిక ఆంజనేయులు, బీసీ వేదిక నేత డీఎం ఓబులేసు డిమాండ్ చేశారు. గురువారం అఖిలపక్ష నేతలు శివానందపురంలో భూమన పిచ్చమ్మ ఇంటి కూల్చివేత ప్రాంతాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి జిల్లా కలెక్టరేట్ వద్ద బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నేతలు మాట్లాడుతూ పేద ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న అక్రమార్కులు ఫేక్ డాక్యుమెంట్లు సృష్టించుకుని అధికారులకు లంచాలు కట్టబెట్టి ఇంటి

పన్నులు,నీటి పన్నులు, కరెంటు బిల్లుల్లో పేర్లు మార్చుకుంటూ నకిలీ దస్త్రాలతో ఆస్తులను స్వాహా చేసే కాల్ మనీ దందాలకు అడ్డాగా పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయని విమర్శించారు. తమకు జరిగిన,జరుగుతున్న అన్యాయాన్ని చెప్పుకుందామనుకుంటే వినే పరిస్థితుల్లో కూడా సంబంధిత పోలీసు యంత్రాంగం లేకపోవడం, స్పందిం చకపోవడం వల్లే శివానందపురం ఎస్సీ కాలనీలో ఈ అమానవీయ ఘటన జరిగిందన్నారు. ఈనెల 18 వ తేదీన ఆదివారం మధ్యాహ్నాం శివానందపురం డోర్ నెంబర్ 86/113 లో పిచ్చమ్మ పై దాడి చేసి ఇంట్లోంచి బయటకిడ్చి సామాన్లు ఎత్తుకెల్లి ఇంటికి బీగం వేసి, 21వ తేది బుధవారం ఉదయం 8 గంటల సమయంలో మరో మారు పిచ్చమ్మ పై దాడి చేసి ఇంటిని నేలమట్టం చేసే వరకు కాల్ మనీ ముఠా బాల గురవయ్య ఆగడాలకు రిమ్స్ సిఐ సీతారామిరెడ్డి, ఎస్సై చంద్ర బోస్ తదితర పోలీస్ సిబ్బంది అండగా ఉన్నారన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి సారించి అక్రమార్కులపై ఉక్కు పాదం మోపాలన్నారు. ఇంట్లోనీ వస్తువులనన్నింటిని కాజేయడంతో పాటు నిలువ నీడ గల ఇంటి కూల్చివేతతో నిరాశ్రులైన పిచ్చమ్మ కుటుంబాన్ని సత్వరమే కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం కలెక్టరేట్ ఏవో విజయ్ కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. నిలువ నీడలేని పిచ్చమ్మ కుటుం బానికి కూడు, గూడు, గుడ్డ సౌకర్యం సత్వరమే కల్పించాలన్నారు. ఈ కార్య క్రమంలో సిపిఐ నగర కార్యదర్శి యన్. వెంకటశివ, నాయకులు మద్దిలేటి, మల్లి కార్జున,ఆంజనేయులు, భాగ్యలక్ష్మి,లక్ష్మీదేవి, మునెయ్య,నారాయణ,విజయ్ కుమార్, రాము, సతీష్, వెంకటసుబ్బయ్య, పిచ్చమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి

విశాలాంధ్ర-రాయచోటి రూరల్: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణ మాండవ్య నది ఒడ్డున ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో హనమజ్జయంతి వేడకలు ఘనంగా నిర్వహించారు. కాగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు సుగవాసి ప్రసాద్ బాబు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమాన్ జయంతి నేపథ్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.వారందరికీ అన్నదానం చేశారు, రామనామ స్మరణతో ఆలయ పరిసరాలు మారుమోగాయి.ఈ సందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో, శాంతి సౌభాగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రసాద్ బాబు గారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.కార్యక్రమానికి హాజరైన ప్రసాద్ బాబు కి ఆలయ కమిటీ వాకా అన్నయ్య ఆత్మీయ స్వాగతం పలికి శాలువా గజమాలతో ఘనంగా సన్మానించారు.

ఆశాల హామీలకు జీవోలు ఇవ్వండి :రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి

26న చలో కడప కలెక్టరేట్ ధర్నాను జయప్రదం చేయండి : జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ పిలుపు

విశాలాంధ్ర-కడప రూరల్ : రాష్ట్ర ప్రభుత్వం ఆశాలకు ప్రకటించిన వాటికి జీవోలు తక్షణం జారీ చేయాలని కోరుతూ ఈనెల 26వ తేదీ సోమవారం ఉదయం చలో కలెక్టర్ ఆఫీసు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి. సుభాషిణి తెలిపారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా మహిళా దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశా కార్యకర్తలకు గ్రాడ్యుటీ లక్ష 50 వేల రూపాయలు, రిటైర్మెంట్ వయసు 62 సంవత్సరములకు పెంపు, 180 రోజులు చొప్పున రెండు కాన్పులకు వేతనంతో కూడిన మెటర్నటీ సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించారు తప్ప ఇంతవరకు జీవోలు జారీ చేయలేదని తెలిపారు. జీవోలు జారీ చేయకపోవడంతో ఏప్రిల్, మే మాసాలలో చాలామంది ఆశా కార్యకర్తలను రిటైర్మెంట్ చేశారని ప్రకటించిన బెనిఫిట్స్ కూడా ఆశాలకు అందక పోవడం బాధాకరమన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు గుంటి. వేణుగోపాల్ మాట్లాడుతూ పెరిగిన నిత్యవసర ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచకపోవడం దుర్మార్గమన్నారు. ఎన్నికల సందర్భంగా కూటమి నేతలు ఆశాలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీని తక్షణం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి నడ్డా రాజ్యసభలో వేతనాలు పెంచుతామని ప్రకటించి ఇంతవరకు జీవో జారీ చేయకపోవడం ఆశా కార్యకర్తల పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణి స్పష్టంగా కనపడుతుందని అన్నారు. జిల్లా అధ్యక్షురాలు యు. మరియమ్మ మాట్లాడుతూ గడచిన ఐదు సంవత్సరాల నుండి లెప్రసీ మొత్తం పెండింగ్లో ఉన్నదని గత మాసంలో లెప్రసీ మొత్తం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ వారికి ప్రభుత్వం విడుదల చేసినప్పటికీ దానిని ఆశాలకు ఇవ్వకుండా తిరిగి ప్రభుత్వానికి వెనక్కి పంపామని అధికారులు చెప్పడం చాలా దుర్మార్గం అన్నారు. కరోనా కాలంలో కరోనా అలవెన్స్ కూడా ఇవ్వలేదని తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఆశా కార్యకర్తలకు రేషన్ కార్డులు,సంక్షేమ పథకాలు ఇవ్వాలని, సెలవులు లేకపోవడంతో ఆశాలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని ఆదివారాలు, ప్రభుత్వ సెలవులతో పాటు ఆశాడే మినహాయించి మిగిలిన మంగళవారాలన్నీ సెలవు దినాలుగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన హామీలకు జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 26వ తేదీ కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నా కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ఆశా కార్యకర్తలు అందరూ పెద్దఎత్తున తరలివచ్చి ధర్నాను జయప్రదం చేయాలని ఆశాలకు పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో కోశాధికారి సి. అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

ఆధునిక సాహితీ లోకంలో కేతు విశ్వనాథరెడ్డి ఆదర్శనీయుడు

విశాలాంధ్ర-మైదుకూరు: ఆధునిక సాహితీ లోకంలో యువ రచయితలకు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి దీపదారని ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం పూర్వ సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య అన్నారు.గురువారం మైదుకూరులోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణంలో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, సాహిత్య విమర్శకులు, అభ్యుదయ రచయితల సంఘం (అరసం), రాష్ట్ర పూర్వ అధ్యక్షులు ఆచార్య కేతు విశ్వనాథరెడ్డి వర్ధంతి సభను రచయిత, చరిత్రకారుడు బొమ్మిశెట్టి రమేష్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ తవ్వా మాట్లాడుతూ రచయితను దృష్టిలో ఉంచుకొని సాహిత్య విమర్శ చేయ కూడదని కేతు తనకు చెప్పేవారని గుర్తు చేశారు. రాయలసీమ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిని కేతు తన రచనల ద్వారా కృషి చేశారని వివరించారు. సభాధ్యక్షుడు బొమ్మిశెట్టి రమేష్ మాట్లాడుతూ జీవితం అనేది సామాజిక బాధ్యతగా, చేపట్టిన పనిని చిత్తశుద్ధితో చేసి, వచ్చిన అవకాశాన్ని అందిపుచ్చుకొని రుజుమార్గంలో వాడుకొని తెలుగు భాషాభివృద్ధికి కేతు తన జీవితాన్ని ధారపోసారని వెల్లడించారు. కేతు కథలలో పీర్ల సావిడి అత్యంత ప్రాచుర్యం పొంది హిందీ, బెంగాలీ, మలయాళం, మరాఠీ, కన్నడ, ఇంగ్లీషు, రష్యన్ భాషలలో అనువాదం పొందిన తెలుగు కథ కేతుదని చెప్పారు. రాటా అధ్యక్షుడు కొండపల్లి శేషగిరి మాట్లాడుతూ కేతు ఎంత ఎదిగినా ఎంతో ఒదిగి ఉండే నిశ్శబ్ద విప్లమని తెలిపారు.విశ్రాంత ఉపాధ్యాయులు పొలిమేర ఓబన్న మాట్లాడుతూ కేతు బంధువు బ్రహ్మానందరెడ్డి తనకు కేతు గురించి ఎన్నో విషయాలు చెప్పేవారన్నారు. ఈ కార్యక్రమంలో కవి, రచయిత తోట రామ్మోహన్, సబ్ ఎడిటర్ గోసల వీర రాఘవరెడ్డి, తెలుగు ఉపాధ్యాయులు డి.వెంకట రమణారెడ్డి, చిత్రకారుడు కైపు బాలరాజు (బాలు), భాస్కర్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర-మైదుకూరు: మైదుకూరు మండలం కేశలింగాయపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర పెద్ద ఎత్తున పాల్గొన్న గ్రామ ప్రజలు స్థానిక ఆంజనేయస్వామి ఆలయం నుండి గ్రామ వీధుల గుండా శోభాయమానంగా జరిగిన హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు.జైశ్రీరామ్ భారత్ మాతాకీ జై అంటూ నినాదాలతో మారుమ్రోగిన గ్రామం మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వైనం శోభాయాత్ర అనంతరం ఆంజనేయ స్వామి ఆలయం వద్ద అన్నదానం నిర్వహించారు.

హనుమంతుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆర్టీసీ బస్టాండు సమీపంలోని ఆంజనేయ స్వామి గుడిలో గురువారం కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హనుమజ్జయంతి పురస్కరించుకుని ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ఆయన గుడికి వెళ్లారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆయన వేడుకున్నారు. కార్యక్రమంలో వైసిపి మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-చెన్నూరు: స్థానిక బ్రాహ్మణ వీధిలో వెలసిన ఆంజనేయ స్వామి ఆలయంలో గురువారం హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం ఐదు గంటల నుండి సుప్రభాత సేవ, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో పాటు స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు తీర్చుకున్నారు. నిర్వాహకులు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం 12 గంటల నుండి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మూడు గంటల నుండి స్వామివారి గ్రామోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ గ్రామోత్సవంలో కోలాటాలు, యువకుల కర్ర సాములు, వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా హనుమంతు జయంతి వేడుకలు - పలు ఆలయాలలో అన్నదానం కార్యక్రమాలు

విశాలాంధ్ర- బ్రహ్మంగారిమఠం: పరిధిలోనే గ్రామాల వారిగా ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలను నిర్ణయించారు. అందులో భాగంగానే మండల పరిధిలోని పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో తిరుమల తిరుపతి దేవస్థానం,ధర్మ ప్రచార పరిషత్ వారి ఆధ్వర్యంలో పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి వేడుకలు గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పంచామృతాభిషేకం, తమలపాకు పూజలు మరియు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అలాగే హనుమత్ వైభవాన్ని గురించి వక్తలు ప్రసంగించారు.ఈ సందర్భంగా అన్న దానం కార్యక్రమాలు నిర్వహించి అనంతరం గ్రామోత్సవం గావించారు.ఈ కార్యక్రమంలో చాపాడు వెంకటసుబ్బారెడ్డి,దేవాలయ నిర్వా హకులు నాగయ్య,ప్రోగ్రాం అసిస్టెంట్ కడప గోపి బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చెన్నారెడ్డి కృష్ణారెడ్డి,నాగిరెడ్డి, పెంచల్ రెడ్డి,రామిరెడ్డి,నాగేశ్వరరావు, రామసుబ్బారెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పద్మావతి భక్తులు పెద్ద ఎత్తున,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హనుమంతుడి గ్రామోత్సవం

విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లిలో గురువారం హనుమంతుడి గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. హనుమజ్జయంతి పురస్కరించుకుని ఈ కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా మండల పరిధిలోని ఆంజనేయస్వామి ఆలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. హనుమంతుడికి అభిషేకాలు, పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా వేకుల జామున నుంచే వీరాంజనేయస్వామి దర్శనం కోసం భక్తులు బారులు తీరారు. అలాగే పవిత్ర పుణ్యక్షేత్రమైన గండిక్షేత్రం కూడా భక్తులతో కిటకిటలాడింది. ఈ ఉత్సవానికి విశేష సంఖ్యలో భక్తులు తరలిరావడంతో వేంపల్లి కిక్కిరిసింది. భక్తులు హనుమంతుడిని దర్శనభాగ్యం అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అతి బలవంతుడు హనుమంతుడు: తులసిరెడ్డి

విశాలాంధ్ర-వేంపల్లి: అతి బలవంతుడు హనుమంతుడు అని మాజీ రాజ్యసభ సభ్యులు తులసిరెడ్డి పేర్కొన్నారు. వేంపల్లిలో గురువారం నిర్వహించిన హనుమజ్జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్ తులసి రెడ్డి మాట్లాడుతూ హనుమజ్జయంతి హిందువులకు అతి పవిత్రమైన, ముఖ్యమైన పండుగ అన్నారు. అతి ప్రాచీన కాలంలో వైశాఖ మాసం, బహుళ దశమి నాడు, పూర్వ భాద్రా నక్షత్రంలో తిరుమల ఏడు కొండల్లో ఒకటైన అంజనాద్రి కొండమీద వాయుదేవుని వరప్రసాదంతో అంజనా దేవి, కేసరి అనబడు వానర పుణ్య దంపతులకు హనుమంతుడు జన్మించాడని పరాశర సంహిత,శివ మహాపురాణం చెబుతున్నాయి. హనుమంతుడిని ఆంజనేయుడని,అంజనీ పుత్రుడని, వాయుసుతుడని, పవన కుమారుడని కూడా పిలుస్తారు. ప్రసన్నాంజనేయుడుగా, వీరాంజనేయుడుగా, అభయాంజనేయుడుగా, పంచ ముఖ ఆంజనేయుడుగా వివిధ రూపాలలో దర్శనమిస్తాడు. హనుమంతుడు కార్య సాధకుడు,కార్య దక్షుడు,కార్య శూరుడు. అచంచల భక్తి,విశ్వాసాలకు మారుపేరు.అతులిత బలశాలి.సాహస వంతుడు. మహా పండితుడు, బుద్ధిశాలి. సమయస్ఫూర్తికి ప్రతిరూపం. హనుమంతుడు లేకపోతే రామాయణమే లేదని తులసిరెడ్డి అన్నారు.

రాజంపేట అభివృద్ధేనా లక్ష్యం

- ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. అధైర్య పడొద్దు.!
- సమిష్టి కృషితో పని చేద్దాం.. పసుపు జెండాకు అండగా ఉందాం..
- కడప జిల్లాలో జరిగే మహానాడును జయప్రదం చేద్దాం
- మినీ మహానాడులో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు

విశాలాంధ్ర-రాజంపేట: సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్ళు అనే ఉన్నతమైన ఆశయంతో బడుగు, బలహీన వర్గాల వారికి అండగా నిలవాలనే లక్ష్యంతో స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసుకోందని రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్మోహన్ రాజు అన్నారు. గురువారం రాజంపేట పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 43 సంవత్సరాలు అవుతున్నప్పటికి పార్టీ సిద్ధాంతాల కోసం కట్టుబడి బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందన్నారు. పార్టీ స్థాపించిన 43 వసంతాలలో రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు పెట్టించిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందన్నారు. స్వర్గీయ నందమూరి తారకరామారావు మరణాంతరం పార్టీ బాధ్యతలను జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సమర్ధవంతంగా పయనిస్తోందన్నారు. చంద్రబాబు సారథ్యంలో పార్టీ ప్రతిష్ఠతతో పాటు ప్రజా సంక్షేమానికి కూడా తనదైన శైలిలో పరిపాలన సాగించడం జరుగుతుందన్నారు.

రాజంపేట అభివృద్ధే నా లక్ష్యం..

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, దార్శనికుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాజంపేట అభివృద్ధి లక్ష్యంగా పనిచేయడమే తన ప్రధాన కర్తవ్యం అని పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు అన్నారు. చంద్రబాబు నాయుడు ఆశయాలకు అనుగుణంగానే ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ.. సమిష్టి కృషితోనే రాజంపేటను అన్ని రంగాలలో అభివృద్ధికి బాటలు వేస్తున్నామన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం కేటాయిస్తామని భరోసా ఇచ్చారు.

మహానాడును జయప్రదం చేయండి..

ఈనెల 27, 28, 29 తేదీలలో జరిగే మహానాడు కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో జరుపుకుందామని నియోజకవర్గ కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి గ్రామం నుండి 500 మంది తక్కువ కాకుండా సభా ప్రాంగణానికి తీసుకురావాలన్నారు. 43 వసంతాల తర్వాత మొదటిసారి ఉమ్మడి కడప జిల్లాలో పసుపు పండగను.. కన్నుల పండుగగా జరుపుకుందాం అన్నారు. వ్యక్తిగత ఎజెండా కాకుండా పార్టీ అజెండాగా ప్రతి పసుపు సైనికుడు మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలన్నారు. ముఖ్యంగా రాజంపేట నియోజకవర్గ కేంద్రం నుండి భారీ సంఖ్యలో తరలిరావాలని కోరారు.

తాత్కాలిక ఇన్చార్జిగా చమర్తి: దుర్గాప్రసాద్

రాజంపేట నియోజకవర్గ ప్రజలకు తాత్కాలిక ఇన్చార్జిగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు జగన్మోహన్ రాజు అందుబాటులో ఉంటారని నియోజకవర్గ అబ్జర్వర్ దుర్గాప్రసాద్ కార్యకర్తలకు తెలియజేశారు. మినీ మహానాడు కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కార్యకర్తలను ఉత్తేజపరుస్తూ వారిలో భరోసా నింపారు. గత వైసిపి ప్రభుత్వంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలపై ఉన్నటువంటి కేసులను హోం మంత్రితో చర్చించి కేసులను కొట్టివేస్తామన్నారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధైర్య పడకుండా అన్నివేళలా జగన్ మోహన్ రాజు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. మహానాడు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దేపల్లి ప్రతాప్ రాజు, పట్టణ అధ్యక్షులు సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేపూరి వేణుగోపాల్ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధిపై జరిగే సదస్సును జయప్రదం చేయండి: సిపిఐ

విశాలాంధ్ర-మదనపల్లె: జిల్లా సమగ్రాభివృద్ధిపై భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈనెల 31వ తేదీ జిల్లా కేంద్రం రాయచోటిలో జరుగుతున్న సదస్సును జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు టీ.కృష్ణప్ప,తంబళ్లపల్లె నియోజకవర్గపు కార్యదర్శి ఎస్.మనోహర్ రెడ్డిలు ప్రజానీకానికి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక మదనపల్లి రోడ్డు నందుగల పార్టీ కార్యాలయం నందు సదస్సుకు సంబంధించిన ప్రచార కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన టీ.కృష్ణప్ప, యస్.మనోహర్ రెడ్డిలు మాట్లాడుతూజిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల స్థితిగతులు, జిల్లా సమగ్ర అభివృద్ధిపై పాలకుల కర్తవ్యాలు,జిల్లా పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, జిల్లాలో విద్యారంగ అభివృద్ధి-అవరోధాలు, పాలకులు తీసుకోవలసిన తక్షణ కర్తవ్యాలు తదితర అంశాలపై ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందని,ఈ యొక్క సదస్సుకు ముఖ్య అతిథులుగా లిరాష్ట్ర రోడ్డు రవాణాశాఖ, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు,రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టుల నిపుణులు టి.లక్ష్మీనారాయణ గారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ తులసిరెడ్డి, పారిశ్రామిక రంగ నిపుణులు విశ్వేశ్వరనాయుడు, అన్నమాచార్య విద్యాసంస్థల అధినేత చొప్పా గంగిరెడ్డి గారు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.ఎల్. నరసింహులులి తదితరులు హాజరవుతున్నారని అన్నారు.జిల్లా సమగ్ర అభివృద్ధిపై జరుగుతున్న ఈ యొక్క సదస్సుకు అన్ని రాజకీయ పార్టీల వారు, ప్రజాసంఘాలు,జిల్లా అభివృద్ధి కోరుకునే ప్రతి ఒక్కరూ హాజరయి ఈ యొక్క సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మొలకల చెరువు సిపిఐ మండల కార్యదర్శి కే. అంజనప్ప, మండల నాయకులు నిజాముద్దీన్, రెడ్డప్ప, వేమనారాయణ, చౌడప్ప, రామయ్య, గంగులమ్మ, నాగరాణి, ఉత్తన్న, మల్లికార్జున, నాగమల్లు, శంకర, సుధాకర, వెంకటస్వామి, అంజి, కృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

జన సునామీని తలపించిన మదనపల్లి మినీ మహానాడు వేడుకలు

- తెలుగుదేశం కార్యకర్తలే నాకు బలం అంటూ స్పష్టం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ భాష

విశాలాంధ్ర-మదనపల్లె: కడపలో జరగనున్న మహానాడు వేడుకలకు సన్నాహక మినీ మహా నాడు వేడుకలు మదనపల్లి పట్టణం స్థానిక పారడైజ్ ఫంక్షన్ హాల్లో గురువారం వైభవం గా నిర్వహించారు. ఎమ్మెల్యే షాజహాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు నియోజకవర్గంలో నలుమూలాల నుండి తెలుగు దేశం పార్టీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి మినీ మహానాడు వేడుకలలో సందడి చేశారు. మినీ మహానాడు వేడుకలలో బీసీ సోదరులు తెలుగు దేశం తమదే అంటూ విజయంలో పాలుపంచుకున్నారు. పట్టణ పురవీధులు పసుపు తోరణాలతో, మినీ మహానాడు బ్యానర్లతో పసుపు మయం అయింది. ఎమ్మెల్యే షాజహాన్ భాషకు మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలుకుతూ వేదిక వద్దకు తీసుకు వచ్చారు... ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, మార్కెట్ సుధాకర్ నాయుడు, మైనార్టీ నాయకులు ఎస్ఏ మస్తాన్, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు నీలకంఠ, మోదం సిద్ధప్ప, జీకే వెంకట రమణ, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు పోతబోలు సుధాకర్, రాజపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్, రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్ పఠాన్ ఖాదర్ ఖాన్లు మాట్లాడుతూ మదనపల్లి నియోజకవర్గంలో గత 15సంవత్సరాలుగా పాలిస్తున్న ఇతర పార్టీలను తరిమి కొట్టి తెలుగుదేశం జెండా ఎగరేసిన ఘనత మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ భాషా దని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే షాజహాన్ భాష మాట్లాడుతూ పెద్దలు స్వర్గీయ నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన స్ఫూర్తితో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తున్న పాలన భారతదేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు,, అభివృద్ధికి మారుపేరు, క్రమశిక్షణకు మరో పేరు పార్టీలో అభివృద్ధితో పాటు సంక్షేమ పలాలను ప్రజలకు అందిస్తూ సుభిక్షమైన పాలన అందిస్తున్నారని అన్నారు. యువ నాయకులు విద్యాశాఖ మంత్రిగా యువతకి స్ఫూర్తిదాయకమైన లోకేష్ బాబు ఆశయాలకు అనుగుణంగా మదనపల్లి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ప్రాణం ఉన్నంతవరకు అండగా ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకు లు ఎస్ఎం రఫీ, కౌన్సిలర్ తులసి రామకృష్ణ, పనికర్ రెడ్డి, నవీన్ చౌదరి, చిన్న మహేష్, మాజీ కౌన్సిలర్లు బాబు నాయుడు, రాధమ్మ, పులి మహాలక్ష్మి, లక్ష్మీదేవి, పురుషోత్తం, శ్రీనివాసులు నాయుడు, విజయమ్మ, భారతీయుడు, జాఫర్షా, టౌన్ బ్యాంక్ డైరెక్టర్ శివన్న సం ఘం హరిజీవి నాయుడు, జెసిబి వేణు, తల కాయల శీను, దాస్‌రెడ్డి, ఎర్రబల్లి వెంకటరమ ణారెడ్డి, బెల్లె రెడ్డిప్రసాద్, విజయమ్మ, నాగమణి, నందిని రాయల్, ఆర్ఎస్ షంషీర్, నిస్సార్ అహ్మద్, ఆర్ఆర్ వీధి బాబా, జాన్ బాబు, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

శోభయమాణంగా హనుమాన్ శోభాయాత్ర

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లెలో హనుమాన్ శోభా యాత్రను విజయవంతంగా పూర్తి చేశారు. గురువారం సాయంత్రం స్థానిక సొసైటీ కాలనీలోని రామాలయం నుంచి ప్రారంభమైన హనుమాన్ శోభాయాత్ర వైభవోపేతంగా సాగింది. సుమారు రెండు వేల బైకులు, వాహానాలతో ఎన్టీఆర్ సర్కిల్, కదిరి రోడ్డు, చౌడేశ్వరి సర్కిల్, రామారావు కాలనీ రోడ్డు, సీటీఎం రోడ్ ఆర్టీసీ బస్టాండ్, ఆర్టీసీ బస్టాండు, చిత్తూరు బస్టాండు, నిమ్మనపల్లె రోడ్డు సర్కిల్, నెహ్రూ బజార్, అప్పారావు వీధి, బెంగుళూర్ బస్టాండు మీదుగా మల్లికార్జున సర్కిల్ రామాలయం వద్దకు చేరుకొని పది కిలోమీటర్లు ఈ హనుమాన్ శోభా యాత్రను నిర్వహించారు. మొదటిరోజు ఆంక్షలు విధించిన పోలీసులు రెండవ రోజులు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీంతో ప్రశాంత వాతావరణంలో హనుమాన్ శోభాయాత్రను బిజెపి, విహెచ్పి, ఆర్ఎస్ఎస్, హిందూ చైతన్య ఐక్యవేదిక సంఘాల నేతలు ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

మిట్స్‌లో హాస్టల్ యాజమాన్యం, వార్డన్లతో సమావేశం

విశాలాంధ్ర-మదనపల్లె: మదనపల్లె సమీపంలో గల మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్ (మిట్స్) కళాశాల నందు స్థానిక అంగళ్ళలో నిర్వహిస్తున్న హాస్టల్ యాజమాన్యాన్ని మరియు వార్డెన్ లతో కళాశాల ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి మదనపల్లె రురల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ లు పాల్గొన్నారు. కార్యకమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ హాస్టల్లలో సురక్షితమైన, క్రమశిక్షణా వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. వార్డెన్లు అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థుల కోసం క్రమం తప్పకుండా భద్రతా ఆడిట్లు, ఫిర్యాదుల పరిష్కార విధానాలను అమలు చేయాలని ఆయన సూచించారు. హాస్టళ్ళ విద్యార్థులకు, ముఖ్యంగా కుటుంబాలకు దూరంగా ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థులకు రెండవ ఇల్లుగా ఉండాలని, హాస్టల్ వాతావరణాల భద్రత, క్రమశిక్షణను నిర్ధారించడం కేవలం దినచర్యకు సంబంధించిన విషయం మాత్రమే కాదు అని, ఇది విద్యార్థుల శ్రేయస్సు, విద్యా విజయాన్ని ప్రత్యక్షంగా ప్రభావితం చేసే బాధ్యతఅని, ఇది మరవకూడదని ఆయన అన్నారు. సబ్ ఇన్స్పెక్టర్ దిలీప్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు సురక్షితమైన జీవన వాతావరణాలను నిర్మించడంలో విద్యా సంస్థలకు మద్దతు ఇవ్వడంలో స్థానిక పోలీసు శాఖ యొక్క నిబద్ధతను ఆయన చెప్పారు. హాస్టల్ నిర్వాహకులు ప్రతి విద్యార్థి యొక్క వివరాలను, వారి కుటుంబ వివరాలను హాస్టల్లో పొందుపరుచుకోవాలని అన్నారు. హాస్టల్లో క్రమాన్ని నిర్వహించడానికి క్రమం తప్పకుండా హాజరు పర్యవేక్షణ, అత్యవసర ప్రతిస్పందన ప్రణాళిక, సరైన లైటింగ్, నిఘావ్యవస్థలు, ఫిర్యాదుల పరిష్కార యంత్రాంగాలు వంటి కీలక చర్యలు చాలా అవసరం అని అన్నారు. తక్షణమే వార్డెన్లు, సహాయక సిబ్బంది ఉండటం హాస్టల్ నిర్వహణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుంది అని అన్నారు. అంతేకాకుండా, విద్యార్థులు, వార్డెన్లు, చట్ట అమలు అధికారుల మధ్య ఇంటరాక్టివ్ సెషన్లు నమ్మకం, అవగాహనను పెంపొందిస్తాయి. భద్రతా ప్రోటోకాల్లు, ర్యాగింగ్ నిరోధక విధానాలు, సైబర్ అవగాహన గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం నేటి సందర్భంలో కూడా అంతే ముఖ్యమైనది అని అన్నారు. ఆర్ఆర్ఆర్ అకాడమీ ప్రెసిడెంట్ నాదెళ్ల ద్వారకానాథ్ మాట్లాడుతూ విద్యార్థుల పరిరక్షణ, భద్రతపై ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన అన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కమల్ బాషా, ఇంటర్నేషనల్ సెల్ సీనియర్ మేనేజర్ యూ విజయ లక్ష్మీ, పీఆర్ఓ మారుతీ ప్రసాద్, రియాజ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

నాగరాజు, పృథ్వి రాజ్, ఓబులేసులను యూనియన్ బాధ్యతల నుంచి తొలగింపు

- మదనపల్లి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు సాంబశివ

విశాలాంధ్ర-మదనపల్లె: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధం మదనపల్లి మున్సిపాలిటీ కార్యదర్శి నాగరాజు మరియు కమిటీ సభ్యులు పృథ్వీ రాజ్, ఓబులేసు యూనియన్లో ఆర్థిక అరాచకాలకు పాల్పడారని ఆరోపణలపై వీరిని యూనియన్ బాధ్యతల నుంచి తొలగించామని ఆ యూనియన్ గౌరవాధ్యక్షులు సాంబశివ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్లో ఇటీవల జరిగిన ఆర్థిక, అరాచకాలను విచారించిన అనంతరం, దానికి బాధ్యులైన వారిని యూనియన్ బాధ్యతల నుంచి తొలగాంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు, అన్నమయ్య జిల్లా ఇంఛార్జి రామచంద్రయ్య సూచన మేరకు తొలగించామని తెలిపారు. యూనియన్ హక్కుల పరిరక్షణ, నైతిక విలువల పరిరక్షణ కోసం ఏఐటీయూసీ కి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కు చెడ్డపేరు తెచ్చే విధంగా వీరు వ్యవహరించారని ఈ చర్య తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు.